
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
జనగామ
20
శనివారం 19, ఆగస్టు 2017





చిన్నపెండ్యాలలో సర్వాయి పాపన్న విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న నాయకులు

సామాజిక ఉద్యమనాయకుడు పాపన్న

- ఆయన చరిత్రను భావితరాలకు అందించాలి
- సూచించిన వక్తలు
- ఊరూరా ఘనంగా జయంతి వేడుకలు

వివరాలు : లోపలి పేజీల్లో..

జనగామ నర్సరీలో నాటేందుకు సిద్ధంగా ఉన్న మొక్కలు



హరిత యజ్ఞం



జనగామ చంపక్‌హిల్స్‌లో సీడ్‌బాల్స్ వేస్తున్న కలెక్టర్

హరితహారం ప్రారంభిస్తున్న మంత్రి కడియం, తదితరులు (ఫైల్)



నిత్యం కరువు కాటకాలతో కొట్టుమిట్టాడే జనగామ జిల్లాలో ఇపుడు హరితయజ్ఞం నడుస్తోంది. ఇందులో జిల్లాలోని అన్నిశాఖల అధికారులు భాగస్వాములవుతున్నారు. ఒకవైపు ఊరూరా హరితహారం కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. మరోవైపు కోటి విత్తన బంతులను వెదజల్లారు. కోటి మొక్కలు నాటడమే లక్ష్యంగా పెట్టుకొని ఇప్పటికే సగభాగం పూర్తిచేశారు. వర్షాభావ పరిస్థితుల వల్ల కొంత వెనకబడినప్పటికీ కోటి సీడ్‌బాల్స్‌ను వెదచల్లి ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలిచారు. కలెక్టర్, ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు కొండలు, గుట్టల్లో తిరిగి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇదే స్ఫూర్తి ఇక ముందు కూడా కొనసాగితే త్వరలోనే జనగామ ఆకుపచ్చ జిల్లాగా తయారవుతుందనడంలో ఎలాంటి సందేహంలేదు.

- జనగామ టౌన్

టార్గెట్ కోటి మొక్కలు.. మరో కోటి సీడ్‌బాల్స్

సీడ్‌బాల్స్ టార్గెట్ సక్సెస్

సీడ్‌బాల్స్ లక్ష్యంగా 95.76 చేరి లక్ష్యానికి చేరువైంది

నియోజకవర్గం	సీడ్‌బాల్స్ టార్గెట్	పూర్తయిన శాతం
జనగామ	28 లక్షలు	27.90
పాలకుర్తి	25 లక్షలు	24.02
స్టేషన్‌ఘన్‌పూర్	36 లక్షలు	34.24
ఆలేరు(గుండాల)	10 వేలు	9.60
	89.10 లక్షలు	95.76

- శాఖలవారీగా లక్ష్యం
- ముందంజలో పోలీసులు
- పర్యవేక్షిస్తున్న స్పెషల్ ఆఫీసర్లు
- ప్రత్యేక శ్రద్ధపెట్టిన కలెక్టర్
- మొలకెత్తుతున్న విత్తనబంతులు

వివరాలు : 12లో..

9

గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడాలి

అందుకోసమే కులవృత్తులకు ప్రోత్సాహకాలు

విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు

జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

జ్ఞాపకాల పరిమళం.. ఫొటో

ప్రతీ ఒక్కరి జీవితంతోనూ పెనవేసుకున్న అపు'రూప' బంధం

కాలానుగుణంగా ఫొటోగ్రఫీలో ఎన్నెన్నో ఆధునిక మార్పులు

కెమెరా ఫోన్లతో విస్తృతమైన ఆదరణ

డ్రోన్ కెమెరాల చిత్రీకరణకు సంపన్నుల మొగ్గు

నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం



సెంటర్ స్ప్రెడ్‌లో...

APGVB We are with you!

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ (APGVB)

(భారత ప్రభుత్వరంగ సంస్థ)
వ్యవస్థాపకులు : భారతీయ స్టేట్ బ్యాంక్
ప్రాంతీయ కార్యాలయం, వరంగల్. ఫోన్ : 0870-2460210

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

ఈ క్రింద పేర్కొనబడిన ఖాతాదారులు మా బ్యాంకు యందు బంగారు ఆభరణములను తాకట్టుపెట్టి ఋణము పొందినారు. అట్టి ఋణము నిర్ణీత గడువులో చెల్లించనందున వారికి మా వద్ద నమోదు చేయబడిన చిరునామాలకు నోటీసులు పంపించడమైనది. చరవాణి ద్వారా తెలియజేసిననూ, బ్యాంకు సిబ్బంది స్వయంగా కలిసిననూ స్పందించనందున వేలం వేయుటకు నిర్ణయించబడినది. చిరునామాలలో మార్పుల వలన కొన్ని నోటీసులు తిరిగి వచ్చినవి. నోటీసులు ముట్టినవారు స్పందించనందున ఈ క్రింది వారి బంగారు ఆభరణములను బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు ఎక్కడ ఎలా ఉన్నవి అలాగే అనే ప్రాతిపదికన ది. 28-08-2017 సోమవారం సా॥ 4 గం॥లకు ఈ దిగువ పేర్కొనబడిన శాఖల ఆవరణలో వేలము వేయుటకు నిర్ణయించడమైనది. కావున ఆసక్తి కలవారు వేలమునందు పాల్గొనగలరు.

I హన్మకొండ బ్రాంచి నందు వేలం నిర్వహించు శాఖలు :
(1) జఫర్‌ఘడ్ 2) హన్మకొండ, 3) డి.పి.ఓ, 4) ముచ్చర్ల, 5) హసన్‌పర్తి, 6) అక్నెపల్లి 7) కాజీపేట, 8) ధర్మసాగర్

II మహబూబాబాద్ బ్రాంచి నందు వేలం నిర్విహించు శాఖలు :
(1) మహబూబాబాద్ - II, 2) డోర్నకల్

III ఫోర్ట్ వరంగల్ బ్రాంచి నందు వేలం నిర్వహించు శాఖలు :
1) కాశిబుగ్గ, 2) సంగెం, 3) దామెర, 4) మచ్చాపూర్, 5) ఫోర్ట్ వరంగల్

IV ములుగు బ్రాంచి నందు వేలం నిర్వహించు శాఖలు :
1) నల్లబెల్లి, 2) ఆకులవారి ఘన్‌పూర్, 3) మల్లంపల్లి, 4) వెంకటపురం, 5) పస్రా 6) ములుగు, 7) వెంకటాపూర్

V జనగాం బ్రాంచి నందు వేలం నిర్వహించు శాఖలు :
(1) రఘునాథ్‌పల్లి, 2) బచ్చన్నపేట్, 3) తరిగొప్పుల, 4) గుండాల, 5) జనగామ

VI తొర్రూరు బ్రాంచి నందు వేలం నిర్వహించు శాఖలు :
1) నాంచర్‌మదూర్, 2) రాయపర్తి, 3) దంతాలపల్లి

VII భూపాలపల్లి బ్రాంచి నందు వేలం నిర్వహించు శాఖలు :
1) ఆజాంనగర్, 2) చెల్పూర్

VIII బుద్ధారావుపేట్ బ్రాంచి నందు వేలం నిర్వహించు శాఖలు :
1) నెక్కొండ, 2) ఖానాపూర్,

IX పరకాల బ్రాంచి నందు వేలం నిర్వహించు శాఖలు :
1) పరకాల

క్ర. సం	అకౌంట్ నెం.	ఋణగ్రహీత పేరు, తండ్రి / భర్త చిరునామా	బరువు గ్రాములు
		ఆకులవారి ఘన్‌పూర్ బ్రాంచ్ : 9490157413	
1.	73119385053	నంతెబాద్ శ్రీనివాస్, మనదయ్య, గుర్రేవుల	25.9
2.	73119487850	నక్క విజయ నిర్మల, శంకర్, ఏటూర్‌నాగారం	27.1
3.	73119579944	కొండగొర్ల ధనలక్ష్మి, బాబు, ఏటూర్‌నాగారం	28.5
4.	73119865222	నంతెబాద్ శ్రీనివాస్, మనదయ్య, గుర్రేవుల	22.6
5.	73120081822	పెద్దబోయిన శ్రీను, నర్సయ్య, ఏటూర్‌నాగారం	13.8
6.	73119957077	ఇజ్జల శ్రీను, తావిటి నాయుడు, ఏటూర్‌నాగారం	25.6
7.	73120051161	ఆర్‌క క్రిష్ణ, లక్ష్మయ్య, ఆకులవారి ఘన్‌పూర్	31,7
8.	73120106871	చిలుముల అణకక్క, పోషమల్లి, దేవాదుల.	20.2
9.	73120203922	ఆకుతోట లక్ష్మినారాయణ, వెంకటయ్య, గొర్రేవుల	34.4
10.	73120266609	యాలం బాబు, పెద్ద నర్సయ్య, శాపల్లి	19.9
11.	73120318923	చింతకుంట్ల సుమన్, నారాయణ, ముప్పనపల్లి	20.1
12.	73120345888	నిమ్మగడ్డ శ్రీలక్ష్మి, వెంకటేశ్వరరావు, కమలాపూర్	21.8
13	73120321129	తాటి సత్యం, సమ్మయ్య, బుట్టాయిగూడెం	14.1
		మహబూబాబాద్ బ్రాంచ్ - 2 : 7382620376	
1.	73119375340	కట్టూరి ఈశ్వరమ్మ, బ్రహ్మచారి, కంబాలపల్లి	25
2.	73120056986	నూకాల సరిత, సుధాకర్, తల్లారివెంకటేశ్వర్లు కాలని	53
3.	73120206219	బొర్ర పార్వతమ్మ, శ్రీరాములు, పాతరెడ్యాల	15.10
4.	73120285099	షేక్ ఇమామ్ పాష, కాసీం, కొల్లాపూర్	32.20
		జఫర్‌గడ్ బ్రాంచ్ : 9490157443	
1.	73119217340	రామారం బూక్య, బాబురావ్, టిబి తండ	36
2	73119262767	వెంకటేశ్వర్లు కొండేటి, ఎల్లయ్య, సాగరం	32
3	73118400685	అరుణ మొట్టుక, బిక్షపతి, జఫర్‌గడ్	28
4	73119382824	సమ్మయ్య వడ్డకొండ, కొమురయ్య, ఓగులాపూర్	49.6
5	73118578964	రాజిరెడ్డి గుజ్జుల, వీరారెడ్డి, దమ్మన్నపేట్	49.4
6	73118601350	కొండయ్య కోల, నర్సయ్య, జఫర్‌గడ్	16.7
7	73119795354	మొగులగాని రమ, రవి, ఓగులాపూర్	30.2
		చెలుపూరు బ్రాంచ్ : 9490157448	
1.	73119679892	భద్రమ్మ కొడారి, మంకయ్య, నాచారం	12.7
2.	73119840092	బాతోతు వస్రం, తౌర్యా నాయక్, గొర్లవీడు	20.2
3.	73119886082	బండారి కోమల, రాములు, గొల్లపల్లి	27.1
		హన్మకొండ బ్రాంచ్ : 9440903955	
1.	73118667196	శ్రీరామోజు శ్రీధర్ రావు, ఎక్సైజ్ కాలనీ	142.7
2	73118725161	పసునూరి మధుకర్ రెడ్డి, టీచర్స్ కాలనీ	125.5
		వెంకటాపురం బ్రాంచ్ : 9490157180	
1.	73119459764	చెరుకూరి మల్లయ్య, వెంకటాపురం	25.08
2	73119480912	రామెల్ల సూర్యారావు, ఏడుజర్లపల్లి	23.19
3	73119527656	వేల్పుల నర్సింహా రావు, వెంగలరావుపేట	21.96
4	73119695906	జడి లక్ష్మి, ముత్తారం	19.78
5	73119824569	మాదాసు రమ్య, నాగేశ్వరరావు, వెంకటాపురం	21.04
6	73119845400	కొయ్యల దినేష్, సత్యనారాయణ, వెంకటాపురం	16.08
7	73119931376	గుమ్మెల తిరుపతమ్మ, రామారావు, వడగూడెం	29.37
8	73119945244	అడ్డూరి వెంకటేశ్వర్లు, పెంటయ్య, వెంగలరావుపేట	15.32
9	73120051784	బడిష వెంకటనర్సమ్మ, రాంబాబు, ఇప్పలగూడెం	15.99
10	73120137957	శెట్టిపల్లి వజ్రం, నాగేశ్వరరావు, వెంగలరావుపేట	20.34
11	73120248024	చెరుకూరి కుమారి, మల్లయ్య, చొక్కాల	19.93
12	73120273785	కొప్పుల కావ్య, సతీష్ కుమార్, మర్రిగూడెం	23.65
13	73120309418	అట్టం సమ్మక్క, వెంకటేశ్వర్లు, వెంకటాపురం	49.09
14	73120355159	కొప్పుల వెంకటమ్మ, క్రిష్ణమూర్తి, రామవరం	10.18
15	73120356651	ముల్లెకట్టు అనసూయ, లక్ష్మినర్సు, వడగూడెం	19.51
16	73120408635	మడకం సుమ, సర్వేశ్వర్‌రావు, సురవీడు	20.12
		రాయపర్తి బ్రాంచ్ : 8332988669	
1.	73120420878	ఆవుల రమేష్, మల్లయ్య, రాయపర్తి	10.18
2	73119217918	వేముల రమేష్, బిక్షపతి, కాట్రపల్లి	14.36
3	73120172142	మచ్చ సంపత్, కొమురయ్య, రాయపర్తి	19.79
4	73120137708	నిమ్మల కొమురయ్య, రామయ్య, రంగశాయిపేట్	9.52
5	73120103803	గుగులోతు బిక్షపతి, బిక్య, జెత్రం తండా	25.14
6	73120071143	జాటోతు వీరన్న, లచ్చిరామ్, విధ్యానగర్ తండా	10
7	73120069441	గుగులోతు చందు, గంగు, జెత్రం తండా	18.08
8	73119928308	అనంతుల దామోదర్ రెడ్డి, వీరయ్య, జగనాదపల్లి	20.97
9	73119913459	మునావత్ సుధాకర్, దస్రు, రాగన్నగుడెం	20.78
10	73119823021	నేతావత్ రవి, కిష్టు, జానకమ్మ బంద తండా	32.51
11	73119757715	గుగులోత్ బోధా, హనుమ, గుబ్బడి తండా	10.39
12	73119748803	మునావత్ చత్రు, రాము, జికె తండా	29.63
13	73119747399	బూక్య సరోజ, వస్రం, గట్టికల్	25
14	73119884279	శాపురం సాయిలు, కొమురయ్య, పెరికెడు	17.63
15	73119500383	అంగిరేకుల అశోక్, కిష్టయ్య, పెరికెడు	25.72
16	73119420135	నేతావత్ లాల్ సింగ్, హరిచందు, రావులతండా	10.28
17	73119444351	నేతావత్ లాల్ సింగ్, హరిచందు, రావులతండా	41.07
18	73119447250	పున్నం సుజాత, అంజయ్య, పెరికెడు	77.47
19	73119388305	గుగులోతు కైమ, బల్య, ఎకె తండా	21.11
20	73119316725	రమావత్ నరసింహా, లక్ష్మ, ఎకె తండా	10.27
21	73119301195	బూక్య రాజేందర్, చిన్న, గట్టికల్	25.61
22	73119971433	నిమ్మల మల్లేష్, కట్టయ్య, పెరికెడు	28.41
23	73120214968	పనికర ఎల్లయ్య, నర్సయ్య, కొలన్‌పల్లి	10.25
24	73120283636	బదావత్ లక్‌పతి, వెంకట్రాం, సూక్యతండా	33.16
25	73120205205	గజవెల్లి రామశేఖర్, నారాయణ, తిరుమలాయపల్లి	14.79
		నెక్కొండ బ్రాంచ్ : 9490157434	
1.	73120210918	బానోతు రమేష్, పీరు, అప్పలరావుపేట	34.34
2	73120248841	సంకినేని కవిత, ఉప్పలయ్య, నెక్కొండ	28.21
3	73120304454	నేతావత్ వీరన్న, పాప, గొట్లకొండ	20.91
4	73120351835	లక్కర్స్ క్రిష్ణ, బిక్షపతి, చింత నెక్కొండ	32.08
5	73120354745	మాలోత్ రాజు, రాములు, గొట్లకొండ	07.30
6	73120355727	ఇస్లావత్ జివన్, బాలు, రెడ్లవాడ	16.24
7	73120412052	లావుడ్య లకు, ఈర్య, పత్తిపాక	27.62
		బచ్చన్నపేట బ్రాంచ్ : 9490157415	
1.	73118362070	చుంచు రాజయ్య, మల్లయ్య, వెల్దండ	24.70
2	73119221505	కాసర్ల శ్రీనివాస్, సత్యనారాయణ, వెల్దండ	40.00
3	73119864091	గర్నెపల్లి బాలమణి, అంజయ్య, బచ్చన్నపేట	30.00
4	73120173633	అరుణ కాసర్ల, యాకయ్య, వెల్దండ	32.70
5	73120348244	తేలు కిష్టయ్య, రామస్వామి, బోనకొల్లురు	35.00
6	73120363012	బ్రహ్మయ్య అన్నోజు, చంద్రయ్య, లద్నూరు	10.00
		ఖానాపూర్ బ్రాంచ్ : 9490157447	
1.	73118353269	పర్వతపు స్వరూపరాణి, వెంకటేశ్వర చారి, ఖానాపూర్	63.85
2	73118354751	పిండి లక్ష్మి, దూడయ్య, ఖానాపూర్	18.28
3	73118467426	నైలం ధనమ్మ, రవి, ఖానాపూర్	10.45
4	73118447104	మర్రి విజయ, రాంబాబు, ఖానాపూర్	7.78
5	73118834012	తూనం రాము, వెంకన్న, ఖానాపూర్	48.82
6	73120424828	పరచూరి భార్గవి, చంద్రశేఖర్, ఖానాపూర్	29.4
7	73120420448	బానోతు భీమ, హెంకు, మనుబోతులగడ్డ	24.62
8	73120260084	బొంత సునీత, అశోక్, మనుబోతులగడ్డ	17.7
9	73120136465	ధరమ్‌సోత్ రాజు, చంద్రు, బండమీదితండా	29.6
10	73119937684	గిరిశెట్టి పద్మ, వెంకన్న, మనుబోతులగడ్డ	9.71
11	73119804847	యం.డి. సాహెబ్ హుస్సేన్, యాకుబ్ అలి, మనుబోతులగడ్డ	129.54
12	73119694414	బోద రవి, నరసింహ, మనబోతులగడ్డ	30.66
13	73119570952	బాల్నె విజయ, యాకయ్య, ఖానాపూర్	126.87
14	73119594678	కొత్తూరు సంధ్య, క్రిష్ణమూర్తి, పెద్దమ్మగడ్డ	24.4
15	73119597045	కొత్తూరు రమేష్, క్రిష్ణమూర్తి, పెద్దమ్మగడ్డ	23.78
16	73119213049	అజ్మీర స్వామి, లాలు, ఖానాపూర్	14.28
17	73119777662	రాధారపు సుధ, వెంకన్న, ఖానాపూర్	17.55
		జనగామ బ్రాంచ్ : 9490153768	
1.	73119122117	ఎస్. రామనర్సమ్మ	15.9
2	73119532134	ఎ. రాజేశ్వరి	26.9
3	73120362870	జె. నర్సయ్య	34.6
		ఫోర్ట్ వరంగల్ బ్రాంచ్ : 9440908392	
1.	73119609041	పి. వేణు, ఖిలావరంగల్	28.8
		డోర్నకల్ బ్రాంచ్ : 7382620390	
1.	73119189401	గుండు నాగేశ్వర రావు, అమ్మపాలెం	33.15
2	73119215820	బానోతు లక్ష్మణ్, ఉయ్యాలవాడ	22.66
3	73119710630	బూక్య కాలు, గోడతండా	20.28
4	73120373144	మాలోతు గోపి, చెప్ల తండా	11.9
5	73120399775	మునావత్ ఈర్య, బర్లగూడెం	19.9
		గుండాల బ్రాంచ్ : 8331010413	
1.	73119246983	పద్మ దొడ్డి, వస్తకొండూర్	34.28
2	73119582641	మలిపెద్ది కొండల రెడ్డి, రామారం	7.57
3	73119632300	మహేశ్వరం వెంకటేశం, వస్తకొండూర్	31.94
		దామెర బ్రాంచ్ : 9490157419	
1.	73119342814	యం.డి. వాజీద్ పాషా, మొండ్రాయి	15.9
2	73119532009	వేల్పుల ప్రవీణ్, దామెర	25.6
3	73119955570	గొర్రె రాధిక, మైలారం	22.5
4	73120063563	చెత్రాసి సుమన్‌బాబు, పోచమ్మమైదాన్	14.6
5	73120281979	పొలినేని లింగారావు, వికాస్‌నగర్	64.8
		డి.పి.ఓ. బ్రాంచ్ : 9491035470	
1.	73119776523	ఇప్పకాయల కిషన్‌కుమార్, లక్ష్మినారాయణ, సుధానగర్	22.3
		కాజీపేట బ్రాంచ్ : 9490157422	
1.	73119956754	మట్ల వంశీస్వరూప్, హన్మకొండ	24
		హసన్‌పర్తి బ్రాంచ్ : 7382620372	
1.	73119325548	కనుపర్తి బుచ్చయ్య, భద్రయ్య, హసన్‌పర్తి	34.5
2	73119543066	కుంచం రేఖార్జున్, మైసయ్య, హసన్‌పర్తి	59.7
3	73119959642	పిట్టల సునీత, సదానందం, జయగిరి	17.8
4	73120213307	పప్పు స్వర్ణ, శ్రీకాంత్ రెడ్డి, గుంటూర్‌పల్లి	7.3
5	73120236062	బొజ్జ కుమార స్వామి, సారయ్య, జయగిరి	15.2
6	73120327483	జన్ను రాణి, కుమార్, హసన్‌పర్తి	15
7	73120332925	ఆమంచ సంపత్ కుమార్, మల్లయ్య, హసన్‌పర్తి	35
		సంగెం బ్రాంచ్ : 9490157441	
1.	73120156244	కొట్టమ్ సునీత, గోవర్ధన్, నల్లబెల్లి	22
2	73120351824	బోడ వెంకన్న, హటియ, ఎలుగూరు స్టేషన్	23.4
3	73120262934	బోడ వెంకన్న, హటియ, ఎలుగూరు స్టేషన్	20.25
4	73120163228	జన్ను దేవదాస్, నర్సయ్య, శాపూర్	9.4
5	73119606528	లావుడ్య బాలు, బిచ్య, ఎలుగూరు స్టేషన్	12.6
		ములుగు బ్రాంచ్ : 9440908393	
1.	73120370234	పతేటి సులోచన, సమ్మిరెడ్డి, నర్సాపూర్	30.29
		అక్నెపల్లి బ్రాంచ్ : 9490157412	
1	73120035081	శ్రీ బోయిన సమ్మయ్య, రాజయ్య, అక్నెపల్లి	119.39
2	73120103495	సోమసాని ఐలయ్య, రాములు, పర్లపల్లి	28.09
3	73119627628	కత్తుల రాయమల్లు, కొమురయ్య, పిడిసిల్ల.	31.9
4	73119636382	శ్రీ దూడపాక తిరుపతి, కొమురయ్య, అక్నెపల్లి.	12.38
5	73119753448	నిమ్మాటి రాజేందర్, తిరుపతి, పికెపల్లి.	22
6	73119757250	నిమ్మాటి రాజేందర్, తిరుపతి, పికెపల్లి.	12.12
7	73119852086	దూడపాక స్వరూప, భర్త తిరుపతి, అక్నెపల్లి.	5.88
		ఆజామ్‌నగర్ బ్రాంచ్ : 9490157414	
1.	73115670973	ఆలూరి దేవేందర్ రెడ్డి, నాగారం	19.5
2.	73118983202	బిలుగు సులోచన, శ్రీనివాస్, దూదెకులపల్లి.	17.4
3.	73119113475	జామరప స్వరూప, జవహర్‌నగర్ కాలనీ, భూపాలపల్లి.	35
4.	73119391805	మాచెర్ల సమ్మయ్య, పోషయ్య, కమలాపూర్.	22.1
5.	73120154735	కుసుమ విజయ, సుదర్శన్, ఆజాంనగర్.	46.6
6.	73120253690	అనంతరావు, అజ్మీరా, దీక్షకుంట.	39
		పరకాల బ్రాంచ్ : 9490153765	
1.	73119306115	పెండల సారయ్య, వెల్లంపల్లి.	24.55
2.	73119453693	ఉడుత రాజు, సీతారాంపురం.	49.27
3.	73119489041	ఉడుత రాజు, సీతారాంపురం.	15.97
4.	73120253736	ఆలెటి రమ్య, పరకాల.	25.08
		తరిగొప్పుల బ్రాంచ్ : 9490157438	
1.	73119374471	సుంకరి కనకమ్మ, బిక్షపతి, తరిగొప్పుల.	29.99
2.	73119535226	గొపగాని రాములు, కొమురయ్య, అబ్దుల్‌నాగారం. తరిగొప్పుల.	15.56
3.	73119735509	మంచినీల్ల అంజలి, కృష్ణస్వామి, బొంతగట్టునాగారం.	11
4.	73120158810	ముదావత్ రామ్‌సింగ్, వెంకటి, వెంకటి తండా.	20.71
		ముచ్చర్ల బ్రాంచ్ : 9490157431	
1.	73119664047	మాదారి మాధవి, ముచ్చర్ల.	24.200
2.	73119478380	మాట్టెడ రంజిత్, ముచ్చర్ల.	9.50
3.	73119506363	గుడికందుల లింగమూర్తి, ముచ్చర్ల.	24.20
4.	73119787105	మాట్టెడ సారమ్మ, ముచ్చర్ల.	19.200
5.	73119969071	గుడికందుల లింగమూర్తి, ముచ్చర్ల.	23.00
6.	7312012040	కుక్కముడి లక్ష్మి. నాగారం.	17.500
7.	73120208455	బొక్క రాజయ్య, ముచ్చర్ల.	11.500
8.	73120278489	మాట్టెడ పద్మ, ముచ్చర్ల.	8.00
9.	73120281174	బొయిని రాములు, అంబాల.	34.500
10.	73120358014	మాదారి దేవేందర్, నాగారం.	23.00
		వెంకటపూర్ బ్రాంచ్ : 9490157440	
1.	73119342892	పంబిడి లక్ష్మన్‌రావు, రామారావు, వెంకటపూర్.	34.78
2.	73119742186	మంద బిక్షపతి, చిన్నవీరయ్య, వెంకటపూర్.	5.7
3.	73120125884	యం.డి ముంతాజ్, యాకుబ్ పాషా, వెంకటపూర్.	.....
4.	73120188823	జటోతు వెంకట్‌రామ్‌సింగ్, కస్రానాయక్, లక్ష్మిదేవిపేట.	28.13
		మాచ్చపూర్ బ్రాంచ్ : 8332988670	
1.	73120101272	బీమగాని సౌందర్య, సారయ్య, ఎల్కుర్తి.	20
2.	73119868653	వాంకుడొతు బాలు, బాలు, విశ్వనాత్‌పూర్.	20
		రఘునాథపల్లి బ్రాంచ్ : 9490157445	
1.	73119582801	రాగి నరేందర్ రెడ్డి.	21.009
2.	73119462165	మాటం నరహరి	16.027
3.	73119970439	పకిడె మల్లేశ్వరి	40.655
		దంతాలపల్లి బ్రాంచ్ : 8332988671	
1.	73119193542	అజ్మీర సూర్య, వీర్య, బొడకతండా.	35.64
2.	73119235096	గుగులోతు కీర్తి, లాల్య, ఆగాపేట.	23.86
3.	73119241838	అజ్మీర బోడనాయక్, రూపుల, కొత్తతండా.	9.94
4.	73119247976	బానోతు లక్‌పతి, సూక్య, అమిరియాతండా.	26.68

'త్రీ ఆర్స్‌పై శ్రద్ధ వహించాలి'

పాలకుర్తి: త్రీ ఆర్స్‌పైనే విద్యార్థులు శ్రద్ధ వహించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా పరిశీలకులు రఘూజీ, రాధాకృష్ణ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ, టెంపుల్ కాలనీ, కేంద్ర ప్రాథమిక పాఠశాలలను వారు సందర్శించి పరిశీలించారు. చదవడం, రాయడం, లెక్కలు చేయడంపై దృష్టిసారిస్తే విద్యార్థులు చదువులో రాణిస్తారని అన్నారు. వారిని తీర్చిదిద్దడం కోసమే ప్రభుత్వం ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య బోధిస్తున్నారని అన్నారు. వారి వెంట ఎంఈవో పోతుగంటి నర్సయ్య, ఫకీర్‌దాస్, మహేందర్‌రెడ్డి ఉన్నారు.

5.	73119597352	సోమరపు సోమేశ్వర్, లచ్చయ్య, దంతాపల్లి.	20.65
6.	73119920557	భూక్య యువరాజు, హర్జ, గైమాతండా.	20.23
7.	73120054832	భూక్య రవి, సెట్యా, ఎర్రకుంటతండా.	22.95
8.	73120084404	గుండ్ల శ్రీనివాస్, బిక్షం, నర్సింహులపేట.	50
9.	73120160919	భూక్య కైలా, భద్రు, గైమాతండా.	23.1
10.	73120280942	బాదావత్ వెంకన్న, భాగ్య, బొడ్కతండా.	74.33
11.	73120283670	బాదావత్ మంగ్యా, బావుసింగ్, బొడ్కతండా.	14.36
12.	73120313924	ఎల్లు మధుసూదన్ రెడ్డి,లక్ష్మినరసింహరెడ్డి, వంతడ్పుల.	46.9
ధర్మసాగర్ బ్రాంచ్ : 9490157449			
1.	73119339243	తొట సంపత్, లింగయ్య, నర్సింగరావుపల్లి.	18.13
2.	73119423249	బంక పార్వతి, చంద్రయ్య, ధర్మసాగర్.	51.01
3.	73119443040	బుస్స ఐలయ్య, మల్లయ్య, పీచర.	34.14
4.	73119663156	బోనగిరి సాంబయ్య, బొందయ్య, సోమదేవరపల్లి.	17.48
5.	73120028697	బాకటి సరిత, రాజు, దేవునూరు.	23.66
6.	73120122714	మిట్లపల్లి సాంబరాజు, కెదారి, రామన్నగూడెం.	34.89
7.	73120282112	పొడిశెట్టి చిరంజీవి, సామెలు, దేవునూరు.	26.23
8.	73120357984	ఆరెల్లి లక్ష్మి, యాదగిరి, దేవునూరు.	20.
మల్లంపల్లి బాంచ్ : 9490157428			
1.	73119375351	పెండ్లి సంజీవ్, సమ్మయ్య, హనుమాన్ నగర్.	22.9
2.	73119541207	జంపల సరోజన, చిన్నమల్లయ్య, యండి.గౌస్‌పల్లి.	9.9
3.	73119900619	సప్పారపు మల్లేశ్వరి, పెద్ద మస్తాన్ రెడ్డి, శ్రీనగర్.	31
4.	73119902414	భూక్య భద్రు, నాజు, భూపాల్‌నగర్.	21.2
నాంచారిమడూర్ బ్రాంచ్ : 9490157433			
1.	73119270777	బానోతు రవి, రాములు	39.900
2	73119314581	అనుముల వెంకన్న, మల్లయ్య	11.424
3	73119348362	పింగిలి ఉష, సంతోష్	50.000
4	73119478062	వెంకన్న గుగులోతు, ధూల్య	30.000
5	73119523254	చిదిమిల్ల లక్ష్మయ్య, జెనార్ధన్	35.600
6	73119535941	శ్రీను బానోతు, రాజు	11.200
7	73119621637	మండ ఎల్లమ్మ, ఎల్లయ్య	24.944
8	73119630710	వాంకుడోతు లక్యా, పుల్య	23.500
9	73119633904	రాపాక మనోధర చారి, రామయ్య	8.700
10	73119932552	వాంకుడోతు వెంకన్న, సోమ్లు	26.200
11	73120048692	బొమ్మెరబోయిన వెంకన్న, ఎల్లయ్య	25.448
12	73120386926	యాకూబ్ లకావత్, సజ్జన్	26.300
13	73120425265	బాదావత్ బక్కులు, హరియ	29.900
14	73120395089	బానోతు కిషన్, లక్య	29.962
కాశిబుగ్గ బ్రాంచ్ : 9440908387			
1.	73120155150	కూరకుల చంద్రశేఖర్, కాశిబుగ్గ.	49
పస్రా బ్రాంచ్ : 9490157437			
1.	73118882582	తండా అంజనేయులు, బిక్షం, మోదులగూడెం.	48.67
2.	73118742880	బానోతు చిన్న, లుంబా, కార్లెపల్లి.	19.85
3.	73115762515	ఆకునూరి సరిత, స్వామి, గోవిందరావుపేట.	16.89
నల్లబెల్లి బ్రాంచ్ : 9490157432			
1.	73118481699	బాషబోయిన చంద్రయ్య, దస్తాగిరిపల్లి.	43.28
2.	73118725445	లండె బాపురావు, గోపాలపురం.	20.1
3.	7318842240	జాటోతు చెతన్ కుమార్, ముచ్చింపుల.	29.13
4.	73119157060	ఎల్లగొండ భాస్కర్, నల్లబెల్లి.	28.65

నిబంధనలు : 1) ఏ నోటీసు లేకుండా, ఏకారణం చూపకుండా వేలం తేదీని పొడిగించుటకు, రద్దుచేయుటకు మరియు తగిన ధర రానిచో తిరిగి వేలం నిర్వహించుటకు బ్యాంకువారికి పూర్తి అధికారము కలదు.
2) వేలందారుని ఏ ఆఫర్‌నైనను అంగీకరించుట లేదా తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి హక్కు కలదు.
3) వేలం పాటలో పాల్గొనదలచినవారు అదేరోజు ముందుగా 1000/- రూపాయలు ధరావత్తుగా చెల్లించవలెను.
4) వేలంలో గెలిచిన పాటాదారులు పాట మొత్తమును వేలం పూర్తి అయిన వెంటనే చెల్లించి వస్తువులను తీసుకుని వెల్లవలెను. లేనిచో చెల్లించిన ధరావత్తును స్వాధీనపరుచుకొనబడును.
5) నగల బరువునకు, నాణ్యతకు బ్యాంకువారికి పూచీ ఏమీలేదు.
6) ఇతర నియమ నిబంధనలు, షరతులకై బ్యాంకు మేనేజర్ గారిని సంప్రదించగలరు.
7) ఈ పాటా లావాదేవీలలో బ్యాంకువారిదే తుదినిర్ణయం అని గ్రహించగలరు.
మరియు ఈ విషయమై ఎటువంటి ఉత్తరప్రత్యుత్తరములు జరుపబడవు.

ముఖ్యగమనిక : 1) మేము పంపిన నోటీసు అందనివారు ఈ ప్రకటనను నోటిసుగా భావించి, వేలం తేదీలోగా బాకీ చెల్లించి మీ ఆభరణములను తీసుకొనగలరని విజ్ఞప్తి. లేనిచో తమ వస్తువులు వేలం వేయబడును.
2) నోటీసులు అందనివారు కొంత మొత్తమును జమచేసి పూర్తిగా కట్టనివారు వేలం తేదీనాటికి పూర్తిగా చెల్లించనిచో వారి ఆభరణములు కూడా వేలం వేయబడును.
3) ఖాతాదారులలో ఎవరైనా మరణించి ఉండిన వారి వారసులకు కూడా ఈ ప్రకటన పూర్వకముగా తెలియజేయడమైనదిగా భావించవలెను.
4) వేలం తరువాత బాకీ పూర్తిగా రద్దుగాని పక్షంలో మిగిలిన బాకీ పైకం కొరకు బాకీ దారునిపై లేదా వారసులపై చట్టరిత్యా చర్యతీసుకోబడును.
5) వేలంరోజు తరువాత ఏరోజునైనా వస్తువలను వేలం వేయుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు.
6) తూకంల యొక్క వివరములు ఈ ప్రకటనలో లేనివారు వారి యొక్క సంబంధిత శాఖ అధికారిని సంప్రదించగలరు.
తేది : 19-08-2017
సం/- **ప్రాంతీయ అధికారి**, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, వరంగల్ ప్రాంతీయ కార్యలయం.

చిలుపూర్ ఎస్సీ కాలనీలో హెల్త్ క్యాంపు

- 50 మంది జ్వర పీడితుల గుర్తింపు
- పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసిన వైద్యులు



జ్వరపీడితులను పరీక్షిస్తున్న డాక్టర్ చందు, ఇతర సిబ్బంది

చిలుపూర్: వారంరోజులుగా చిలుపూర్ దళిత కాలనీలో విషజ్వరాలతో ఇబ్బందులు పడుతున్న రోగులను గుర్తించిన వైద్యారోగ్య శాఖ ఎట్టకేలకు శుక్రవారం కాలనీలో ప్రత్యేకంగా హెల్త్ క్యాంపును ఏర్పాటు చేసి చికిత్స ప్రారంభించింది. మల్కాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చందు ఆధ్వర్యంలో వైద్యబృందం ఇంటింటికీ వెళ్లి జ్వర పీడితులను గుర్తించి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చందు మాట్లాడుతూ ఇప్పటివరకు 50 మంది పీడితులను గుర్తించి మందులు పంపిణీ చేశామని, వైరల్ జ్వరాలుగా గుర్తించి తగిన వైద్యాన్నందిస్తున్నామని అన్నారు.

వైద్య సౌకర్యాలపై ఎప్పటికప్పుడు జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి సమీక్షిస్తున్నారని, బాధితులకు పూర్తిగా నయమయ్యేంతవరకు క్యాంపు కొనసాగిస్తామని అన్నారు. ఇంటి పరిసరాల్లో చెత్త చెదారం నిల్వలు లేకుండా పారిశుద్ధ్య చర్యలు చేపడుతున్నట్లు పంచాయితీ కార్యదర్శి దేవీప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి రాంకిషన్, హెల్త్ సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి, ఝాన్సీరాణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

జనగామ టౌన్: జనగామ మండలం వడ్లకొండ సమీపంలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. జిల్లా కేంద్రంలోని వీవర్స్ కాలనీకి చెందిన బి.ఉపేందర్(35), యాకన్న ఇద్దరు కలిసి ద్విచక్ర వాహనంపై తరిగొప్పులకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో వడ్లకొండ సమీపంలో దేవాదుల కాల్వ కోసం తవ్విన మట్టిదిబ్బకు ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో ఉపేందర్ అక్కడికక్కడే మృతి చెందగా యాకన్న తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు యాకన్నను జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుడు ఉపేందర్ జనగామలోని ఓ బంగారం షాపులో గుమస్తాగా పని చేస్తున్నాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

లింగాలఘణపురం: మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన గుండ్లపల్లి సమ్మయ్య(70)అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈనెల 12న నవాబుపేట వద్ద రహదారిపై సైకిల్ మీద వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈసంఘటనలో తీవ్రగాయాలపాలైన సమ్మయ్య చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. మృతునికి భార్య జయమ్మ, ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు.

బాధిత కుటుంబానికి డిప్యూటీ సీఎం పరామర్శ

చిలుపూర్ : పదిహేను రోజుల క్రితం మండలంలోని చిన్నపెండ్యాల గ్రామానికి చెందిన జనగాం వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందగా, అయన కుమారుడు టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు జనగాం యాదగిరి కుటుంబ సభ్యులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి శుక్రవారం పరామర్శించి, ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రాజారపు ప్రతాప్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, ఎంపీపీ వంగాల జగన్మోహన్ రెడ్డి, జడ్పీటీసీ స్వామినాయక్, సర్పంచ్ తాళ్లపల్లి సమ్మయ్య, ఎంపీటీసీ తాళ్లపల్లి సంపత్‌కుమార్, మాజీ సర్పంచ్ వెంకటయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి, బుగులు వెంకన్న దేవాలయ డైరెక్టర్ గజ్జెల దామోదర్, తాళ్ళపల్లి జగన్నాథం, గంగరాజు ఉన్నారు.

బహిరంగ ప్రకటన

ICICI Bank
ICICI బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : ల్యాండ్ మార్క్, రేస్ కోర్సు సర్కిల్, వడోదర - 390 007.
కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా - కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400 051.

బంగారం వేలం సహిత ఆహ్వాన ప్రకటన

ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి తమచే వినియోగించబడిన బంగారు ఆభరణాలపై ఋణవసతి ("వసతి")గా పొందిన వారి బకాయి మొత్తములను తిరిగిచెల్లించవలసినదిగా దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు నోటీసులు జారీ చేయబడినవి. ఋణవసతి క్రింద తమ బకాయిలను తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీతలు విఫలమైనందున, తప్పనిసరి పరిస్థితిలో **ఆగస్టు 28, 2017**న, తనఖా చేయబడిన బంగారు ఆభరణములకు మేము వేలము నిర్వహించుచున్నాము. ఒక వేళ ఈ వేలములో అత్యధిక మొత్తము పొందినచో సదరు మొత్తం సంబంధిత ఋణగ్రహీతకు వాపస్ చేయబడును మరియు వేలం తరువాత మొత్తము తక్కువైనచో తగిన చట్టబద్ధ ప్రొసీడింగ్స్ ద్వారా ఋణగ్రహీత నుండి మిగులు మొత్తము వసూలు చేయబడును. ముందస్తు సమాచారం లేకుండా వేలము నుండి దిగువ ఖాతాలలో దేనినైననూ తొలగించు అధికారం ఐసిఐసిఐ బ్యాంక్ కలిగియున్నది. తదుపరి ఎట్టి ముందస్తు నోటీసు ఇవ్వకనే వేలము తేదీని మార్చు హక్కును ఐసిఐసిఐ బ్యాంక్ కలిగియున్నది.

ఋణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు : ఘట్‌కేసర్	
179305002749	గంగాధి గణేష్
179305002765	బిట్ల అనిల్ కుమార్
179305002745	కొట్టం వేమన్ రెడ్డి
శాఖ పేరు: గోదావరిఖని	
068205004748	వంగపల్లి రాజిరెడ్డి
068205005111	దేవేందర్ లింకలపల్లి
068205005094	చింతల రాజలక్ష్మి
శాఖ పేరు: హుజూరాబాద్, తెలంగాణ	
362905000548	రూపాటి మహేష్
శాఖ పేరు: హైదరాబాద్-డా.ఎఎస్‌రావు నగర్	
024405004879	సూరజ్ కుమార్ థాప
శాఖ పేరు : హైదరాబాద్-హబ్సీగూడ	
006905007048	సునీల్ కుమార్ ముతినేని
006905007819	అనురాధ మంతెన
శాఖ పేరు: హైదరాబాద్-కళ్యాణ్‌నగర్	
111105000728	సరస్వతి బుగ్గవీటి
శాఖ పేరు: హైదరాబాద్-కాపూరిహిల్స్	
112005000955	శివ సూర్య మోహన్
శాఖ పేరు: హైదరాబాద్-మియాపూర్	
111205000789	జానీ పాషా షేక్
శాఖ పేరు: హైదరాబాద్-నల్లకుంట	
037005005883	ప్రశాంత్ కుమార్ సేవెల్ల
శాఖ పేరు:హైదరాబాద్-సంజీవరెడ్డి నగర్	
007505012747	హరిచరణ్ వాసు నన్నూరి
శాఖ పేరు:హైదరాబాద్-సంతోష్‌నగర్	

ఋణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
103505001674	సంజయ్ సింగ్
శాఖ పేరు: జగిత్యాల	
280805000304	అల్లాల రాజేందర్ రెడ్డి
280805000712	దిండు ప్రవీణ్ కుమార్
280805001677	బజారి రమ్య వాణి
280805001341	స్వర్ణం ఉపేందర్
280805001391	[illegible] నవీన్
శాఖ పేరు: జనగాం	
070305007413, 070305009835	బడికె బాబు
070305007753	బానోతు రాజన్న
070305009217	రాజు ముప్పిడి
శాఖ పేరు: కరీంనగర్	
043805003344	జితేందర్ రెడ్డి తొగరు
శాఖ పేరు: కూకట్‌పల్లి-కెపిహెచ్‌బి 6ఫేజ్	
249105000727	గోపాల్ వి
249105000731	ముని భారత్ అద్దంకి
249105000730	పేరిచర్ల పృథ్వీ రాజు
శాఖ పేరు : కూకట్‌పల్లి-నిజాంపేట్	
180505000513	ఉదయ భాస్కర్ భైరవభొట్ల
శాఖ పేరు: కూకట్‌పల్లి-వివేకానందనగర్	
180605000836	బీతి సురేందర్ రెడ్డి
శాఖ పేరు: నర్సంపేట	
092105012645	రాజు బట్టు
092105016318	వీరన్న బానోతు
092105013098	గణేష్ బానోతు
092105015585	జాటోతు రమేష్
092105015680	నబావత్ శ్రీనివాస్
092105015955	రాజు జర్పుల
092105016023	జర్పుల వెంకన్న
092105016046	భోజ్యా గుగులోతు
092105016129	బాలు కొర్ర

ఋణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
092105016176	గుగులోతు శివ
092105016240	శ్రీనివాస్ మాదెం
092105018037	రాకేష్ భూక్య
092105018057	కుమార్ [illegible]
092105012734	ధారావత్ అనిల్
శాఖ పేరు : పెద్దపల్లి	
068305005594	[illegible] శ్రీనివాస్
068305006258	గున్నాల ధనంజయ
068305009107	తిరుపతి నలిమాల
068305005905	కలువల తిరుపతి
068305006389	కొమ్మూరి రాజు
068305009494	బొడ్డ ఉమాదేవి
068305008962	కోలేటి మల్లయ్య
068305010931	ఎలగనుండ్ల వెంకటేశం
068305011921	రావెళ్ల జంపయ్య
068305011964	లత మార్క
శాఖ పేరు: సిరిసిల్ల, తెలంగాణ	
363205000619	జక్కని ఉమాశంకర్
363205000280	కర్ర శ్రీనివాస్
363205000544	రాకేష్ బండారి
363205000549	సాగర్ గాదగోని
363205000604	కుమారస్వామి కోమటి
363205000610	సయ్యద్ అంజద్
363205000616	కొడె వంశీ
శాఖ పేరు : వరంగల్	
020105007769	పెండ్యాల సంతోష్‌కుమార్
020105007241	లింగి సతీష్
శాఖ పేరు : వరంగల్-ఖాజీపేట-రోడ్	
230305000232	శ్రావణ్‌కుమార్ సామిత్రి
230305000345	మహాపాక సాయి వినయ్‌కుమార్
శాఖ పేరు : వరంగల్ JPN రోడ్	
092205003908	శివ బానోత్

ఆగస్టు 28, 2017న మ. 12.30 గం. నుండి మ. 3.30 గం. మధ్య http://gold.samil.in ద్వారా వేలం ఆన్‌లైన్‌లో నిర్వహించబడును.తదుపరి సమాచారం, నియమ నిబంధనలు, వేలంలో పాల్గొనుటకు నమోదుపొందుట కొరకు ఆసక్తిగల కొనుగోలుదార్లు వెబ్‌సైట్/లుకు లాగాన్‌చేయవచ్చును లేదా వేలం పోర్టల్/లు లేదా బ్యాంక్‌ను సంప్రదించవచ్చును. కాలపరిమితి కారణంగా వేలం అదే రోజున పూర్తికాకపోతే అవే నియమ నిబంధనలపై తరువాతి రోజులలో కొనసాగుతుంది అని గమనించగలరు. ఒకవేళ ఖాతాదారు మరణించిన పక్షములో వేలమునకు సంబంధించిన అన్ని నిబంధనలూ వారి చట్టబద్ధ వారసులకు వర్తించును.

తేది: 18.08.2017
ప్రదేశం : హైదరాబాద్, రంగారెడ్డి, వరంగల్, కరీంనగర్

సం/- అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

ఆంధ్రజ్యోతి
జనగామ
జనగామ ● శనివారం 19 ఆగస్టు 2017
జనగామ । బచ్చన్నపేట । నర్మెట । తరిగొప్పుల । రఘునాథపల్లి । దేవరుప్పుల । గుండాల

'మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి'

పాలకుర్తి: చదువుపై ధ్యాస పెట్టాలే తప్ప మత్తు పదార్థాలకు అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకోవద్దని పాలకుర్తి ఎక్సైజ్ ఎస్సై పద్మ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం మండలంలోని వావిలాల, దర్దెపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మత్తు పదార్థాల పట్ల అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుపైనే ఆసక్తి పెంచుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని తెలిపారు. గుట్కాలు, పాన్‌పరాగ్‌లకు కూడా దూరంగా ఉండాలన్నారు. అనంతరం మత్తుకు దూరంగా ఉండాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది సుమన్, తిరుపతి, ఉపాధ్యాయులున్నారు.

ఇంటర్వ్యూ..

పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం



బావండ్ల కృష్ణంరాజు,
చైర్మన్, సిద్ధులగుట్ట

ప్ర: సిద్ధేశ్వరాలయ అభివృద్ధికి ఏయే చర్యలు చేపడుతున్నారు?

జ: జనగామ జిల్లాలో ప్రముఖ శైవక్షేత్రమైన సిద్ధేశ్వరాలయాన్ని అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే యాదగిరిరెడ్డి, విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు సహకారంతో అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.

ప్ర: ప్రధానంగా దృష్టి ఏయే అంశాలపై కేంద్రీకరిస్తున్నారు?

జ: ప్రస్తుతం ఆలయం వద్ద సులభ్ కాంప్లెక్స్ లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం రూ. 10 లక్షలతో ఎస్టిమేట్ వేశారు. ఈ ప్రక్రియ పూర్తి కాగానే టెండర్లు పిలుస్తారు.

ప్ర: సిద్ధేశ్వరాలయం అధికారులు, అర్చకుల మధ్య సమన్వయం లేదనే వాదన వినిపిస్తోంది. దీనిపై మీ స్పందన.

జ: ఆలయ అభివృద్ధికి అంతా కలిసి పని చేయాల్సిందే. అందుకు విరుద్ధంగా వ్యవహరించే వారి పట్ల పాలకమండలి కఠినంగా వ్యవహరిస్తుంది.

- బచ్చన్నపేట

బహుజన వీరుడికి ఊరూరా ఘననివాళి

● సర్దార్ సర్వాయి పాపన్న జయంతి నిర్వహించిన నాయకులు ● ఆయన స్ఫూర్తితో ఉద్యమాలు సాగించాలని పిలుపునిచ్చిన వక్తలు



జనగామ బస్టాండ్ చౌరస్తాలో కేక్ కట్ చేస్తున్న కల్లుగీత కార్మిక సంఘం ప్రతినిధులు



చౌడారంలో..



పెంబర్తిలో..

జనగామ కల్చరల్: సర్దార్ సర్వాయి పాపన్న 367వ జయంతిని జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో జనగామ బస్టాండ్ చౌరస్తాలో పాపన్న చిత్రపటానికి గౌడ సంఘం నాయకులు అంబటి సత్యనారాయణ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో సంఘం జిల్లాకార్యదర్శి బూడిద గోపి మాట్లాడుతూ పాపన్న ఢిల్లీ సుల్తానులను, నైజాం నవాబులను ఎదుర్కొన్న వీరుడన్నారు. పాపన్న చరిత్రను ప్రభుత్వం ప్రజలకు తెలియజెప్పాల్సిన అవసరం ఉందన్నారు. పాపన్న నిర్మించిన కోటలను పర్యాటక ప్రాంతాలుగా మార్చాలన్నారు. ట్యాంక్‌బండ్‌పై పాపన్న విగ్రహాన్ని ప్రతిష్ఠించాలన్నారు. కార్యక్రమంలో గోపా (గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్) వ్యవస్థాపక అధ్యక్షుడు కన్నా పరశురాములు, సహాయకార్యదర్శి బాల్నె వెంకటమల్లయ్య, బోడ నరేందర్, ధర్మభిక్షం, ఇర్రి అహల్య, మల్లేశ్, జె.ప్రకాశ్, ఎం.సుధాకర్, శ్రీకాంత్, రంగు వెంకటయ్య, బాల్నె రవి తదితరులున్నారు.

జనగామ రూరల్: సర్వాయి పాపన్న జన్మదిన వేడుకలు ప్రభుత్వమే నిర్వహించాలని ఎంపీటీసీ దూడల సిద్దయ్య డిమాండ్ చేశారు. మండలంలోని చౌడారంలో గౌడసంఘం ఆధ్వర్యంలో పాపన్న జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో బాల్నె సిద్దయ్య, సిద్దిరాములు, వెంకటయ్య, తదితరులున్నారు. పెంబర్తిలో పాపన్న జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా అంబాల ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఓయూ జేఏసీ నాయకురాలు రంగు బాలలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి నీర్మాల రత్నం, సోమనర్సింహాచారి, మహేందర్‌రెడ్డి, సత్యనారాయణ, ఎమ్డీ. జహంగీర్ తదితరులున్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్న పేట: సర్వాయిపాపన్న జయంతిని మండలకేంద్రంతో పాటు గ్రామాల్లో గౌడసంఘాలు ఘనంగా నిర్వహించాయి. కార్యక్రమాల్లో పీఏసీఎస్ వైస్‌చైర్మన్ తాళ్లపల్లి పెంటయ్య, ముశిని ఎల్లయ్యగౌడ్, నల్లగోని బాలకిషన్‌గౌడ్, ముశిని లక్ష్మయ్య, సత్యనారాయణ, గూడెపు తిరుపతి, కనకయ్య, వేముల లక్ష్మణ్‌గౌడ్, ఎం. వెంకటయ్య, శ్రీశైలం, రాములు, నాగరాజు, శ్రీనివాస్, గురువు, యాదగిరి, అంజనేయులు, బాపురాజు, రాములు, నాగయ్య, రాజయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు. బచ్చన్నపేట చౌరస్తా వద్ద గల తెలంగాణ అమరవీరుల స్థూపం పక్కన పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో విద్యాసాగర్‌గౌడ్, బొమ్మెన రాజయ్య, మైసాగౌడ్, వెంకటేశ్, పర్శరాములు, విజయ్, కేశవులు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

తరిగొప్పులలో..

తరిగొప్పుల: మండలంలోని పలు గ్రామాల్లో సర్వాయిపాపన్న 367వ జయంతి వేడుకలు నిర్వహించారు. మండలకేంద్రంలో గౌడకులస్థులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో తాళ్లపల్లి రాజు, పోశయ్య, మల్లేషం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

దేవరుప్పులలో..

దేవరుప్పుల: మండలకేంద్రంలో పాపన్న జయంతిని టీఆర్‌ఎస్‌మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా కొడకండ్ల మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ తీగల దయాకర్, టీఆర్‌ఎస్ పార్టీ మండల సమన్వయకర్త బస్వ మల్లేశం ఆయన చిత్ర పటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు మొలుగూరి రమేష్, భిక్షపతి, యాదగిరి, బాలరాజు పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి: పాపన్న చరిత్రను ప్రపంచానికి తెలియజేయాలని తెలంగాణ గౌడసంఘం నాయకుడు చింతల మల్లేషం గౌడ్ అన్నారు. ఖిలాషాపురంలో పాపన్న విగ్రహానికి నివాళులర్పించారు. పాపన్న జయంతి కార్యక్రమానికి సంఘం జిల్లా అధ్యక్షుడు వై.కుమార్‌గౌడ్ అధ్యక్షత వహించగా చింతల మల్లేషం, సర్దార్ సర్వాయి పాపన్న చిత్రనిర్మాత,కథానాయకుడు పంజాల జైహింద్‌గౌడ్ హాజరయ్యారు. కార్యక్రమంలో మల్లేషం, వైస్ ఎంపీపీ మల్కపురం లక్ష్మయ్య, యాదాద్రి గౌడసంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, శ్రీహరి, వెంకటేశ్వర్లు, అంజయ్య, చంద్రయ్య,రాజయ్య, రాములు పాల్గొన్నారు.

గుండాలలో..

గుండాల: మండలంలోని సుద్దాల గ్రామంలో సర్దార్ పాపన్న జయంతిని జై గౌడ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గూడ మధుసూధన్‌గౌడ్, గూడ రవి, వెంకటేశ్, రాజు, పరందాములు, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



రఘునాథపల్లిలో పాపన్న జయంతి కార్యక్రమంలో మాట్లాడుతున్న చింతల మల్లేషంగౌడ్



బచ్చన్నపేటలో పాపన్న విగ్రహప్రతిష్ఠాపనకు భూమిపూజ చేస్తున్న నాయకులు



దేవరుప్పులలో..



గుండాలలో..

మూడో రోజు కొనసాగిన పోస్టల్ ఉద్యోగుల సమ్మె

జనగామ టౌన్: జిల్లాకేంద్రంలోని హెడ్ పోస్టాఫీస్ వద్ద గ్రామీణ పోస్టల్ ఉద్యోగులు చేస్తున్న సమ్మె శుక్రవారం మూడోరోజు కొనసాగింది. ఉద్యోగులు దీక్షశిబిరం వద్ద బైఠాయించి డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నాయకులు ఎమ్డీ.అప్సర్, మనోహర్, ఇసాక్, సిద్దయ్య, సత్యనారాయణ, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస శిక్షణ

దేవరుప్పుల: మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం జాతీయ సేవావిభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు విస్డమ్‌ఫౌండేషన్ ద్వారా వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధి శివకుమార్ మాట్లాడుతూ విద్య అనేది అన్ని సమస్యలకు పరిష్కారమని, విద్య నేర్చుకోవడం ద్వారానే పేదరికం నుంచి బయట పడవచ్చన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విద్యాసాగర్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ గణేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు 'జంగా' పరామర్శ

పాలకుర్తి: మండలంలోని దర్దెపల్లి శివారు దుబ్బతండా, తిరుమలగిరి గ్రామాల్లో ఇటీవల అనారోగ్యంతో గుగులోతు సుక్యా, గాదరి సుశీల మృతిచెందగా వారి కుటుంబసభ్యులను శుక్రవారం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జంగా రాఘవరెడ్డి పరామర్శించారు. ఆయన వెంట మల్లారెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్, కుమార్, పుల్లయ్య తదితరులున్నారు.

దేవరుప్పుల: మండలకేంద్రానికి చెందిన బెలిదె శశిరేఖ అనారోగ్యంతో మృతిచెందగా జంగా రాఘవరెడ్డి ఆమె కుమారులు నర్సయ్య, లక్ష్మీనారాయణలను పరామర్శించారు. నడిదె చంద్రమ్మ అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుటుంబసభ్యులను పరామర్శించారు.

మొక్కలు నాటిన ఎంపీడీవో

దేవరుప్పుల: మండలపరిషత్ కార్యాలయం ఆవరణంలో శుక్రవారం ఎంపీడీవో ఉమామహేశ్వర్ హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. వర్షం కురుస్తున్న సమయంలో ఆయన మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ ఉద్యోగుల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

లింగాలఘణపురం: సీపీఎస్ ఉద్యోగులు తలపెట్టిన 'చలో శంషాబాద్' వాల్‌పోస్టర్‌ను శుక్రవారం మండలంలోని నవాబుపేటలో ఆవిష్కరించారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ టీసీపీఎస్ఈఏ ఆధ్వర్యంలో తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని ఉద్యోగులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీసీపీఎస్ఈఏ మండల అధ్యక్షుడు రమేశ్, జిల్లా ప్రధానకార్యదర్శి కేమిడి భాస్కర్, నాయకులు ఉపేందర్, అంజయ్య, భాస్కర్, శ్రీకృష్ణ, శ్రీకాంత్ సురేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'కనీస వేతనం, ఆరోగ్య భద్రత కల్పించాలి'

జనగామ రూరల్: తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న మండల స్థాయి ఉద్యోగులకు కనీస వేతనం, ఆరోగ్య భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలోని సెర్ప్ ఉద్యోగులు మూడురోజులుగా చేపడుతున్న నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి మూడోరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మండల స్థాయి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ సెర్ప్ ఉద్యోగులకు హెచ్‌ఆర్ పాలసీ వర్తింపచేయాలని, కనీస వేతనం రూ. 18500 ప్రతీ నెల సెర్ప్ నుంచి అందించాలని, ఆరోగ్యబీమా, హెల్త్‌కార్డులు, మహిళలకు ప్రసూతి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు అరుణ్‌కుమార్, కార్యదర్శి రజిత, జ్యోతి, ఉమ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్న

● ఊరూరా పాపన్న జయంతి నిర్వహించిన గౌడ సంఘాల నాయకులు ● ఆయన చరిత్రను భావి తరాలకు తెలపాలని డిమాండ్



తాటికొండలో పాపన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నేతలు



స్టేషన్ ఘన్‌పూర్‌లో..

స్టేషన్‌ఘన్‌పూర్: సామాజిక విప్లవకారుడు సర్ధార్ సర్వాయి పాపన్న ఏలిన తాటికొండను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని గౌడ సంఘం నాయకుడు గట్టు ప్రసాద్ బాబు, విగ్రహస్థాపక కమిటీ అధ్యక్షుడు ఐలోని సుధాకర్ డిమాండ్ చేశారు. పాపన్న 367వ జయంతి వేడుకలను తాటికొండలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక ఉద్యమకారుడు పాపన్న జయంతి, వర్ధంతిని ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. గౌడ సంఘం అధ్యక్షుడు బూర్గు కొంరయ్య అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో విగ్రహప్రతిష్ఠ కమిటీకార్యదర్శి ఎం.మధు, మాజీ ఎంపీటీసీలు బాలు, కె.రమేష్, మాజీ ఉపసర్పంచ్ సుదర్శన్, యు.రాజు, కె.మహేందర్, ఐ.రాజు, ఎమ్డీ అరాఫత్, బి.శ్రీను, అశోక్, ఐ.శివయ్య, రాములు, లింగమూర్తి, డి.నాగరాజు తదితరులున్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్: స్టేషన్ ఘన్‌పూర్‌లో సర్వాయి పాపన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. గాంధీ చౌరస్తా వద్ద ఘన్‌పూర్ సర్పంచ్ ఇ.ప్రతాప్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు దశరథం, కె.ఉప్పలయ్య, ఎంపీటీసీ పులియాకయ్య, గట్టు వెంకటస్వామి, కోటి, యాదగిరి, వెంకటయ్య పాల్గొన్నారు.

లింగాల ఘణపురంలో..

లింగాలఘణపురం: సర్వాయి పాపన్న జయంతి వేడుకలు మండలంలోని నవాబుపేట, వడ్డిచర్ల గ్రామంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక గౌడ సంఘాల ఆధ్వర్యంలో పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ గౌడ ఐక్యసాధనసమితి నియోజకవర్గ అధ్యక్షుడు బూడిది నర్సయ్య, రాజేశ్వర్, వీరయ్య, సిద్దుగౌడ్, వీరస్వామి, యాదగిరి, ఎల్లయ్య, కృష్ణస్వామి, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

చిలుపూర్‌లో..

చిలుపూర్: సర్వాయిపాపన్న జయంతిని మండలంలోని చిన్నపెండ్యాలలో నిర్వహించారు. గౌడ సంఘం అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ తాళ్ళపల్లి వెంకటయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో సర్పంచ్ సమ్మయ్య, ఎంపీటీసీ సంపత్‌కుమార్ పాపన్న విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రవీణ్, రాజ్‌కుమార్, సమ్మయ్య, జగన్నాథం, యాదగిరి, నాగభూషణం తదితరులున్నారు

కొడకండ్లలో..

కొడకండ్ల: మండలంలోని గౌడ కులస్థులు సర్వాయిపాపన్న జయంతిని మండలకేంద్రంలోని గౌడ కమ్యూనిటీహాల్‌లో నిర్వహించినట్లు జిల్లా జైగౌడ అధ్యక్షుడు బొమ్మగాని విక్రంగౌడ్ తెలిపారు. కొడకండ్లలోని శ్రీకంఠ మహేశ్వరస్వామి ఆలయం ఆవరణలోని గౌడ కమ్యూనిటీ హాల్‌లో గౌడ నాయకులు పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి, కేకుకట్ చేశారు. కార్యక్రమంలో గౌడఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు పి.వెంకన్న, బీసీ సంక్షేమజిల్లా కార్యదర్శి పూజారి యాకేందర్‌గౌడ్, మండలాధ్యక్షుడు దూలం సతీష్, మామిడి మల్లయ్య, రాందాసు, బాల్నె వెంకటేశ్‌గౌడ్, శేఖర్, నాగరాజు, దేవేందర్ పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి: పాపన్నజయంతిని మండలకేంద్రంలోని గౌడసహకారసంఘం భవనంలో పాపన్న విగ్రహావిష్కరణ కమిటీ అధ్యక్షుడు మూల వెంకన్న నేతృత్వంలో చిత్రపటానికి నివాళులర్పించారు. ఈసందర్భంగా వెంకన్న మాట్లాడారు. కార్యక్రమంలో దామోదర్, ఎలేంద్ర, పరమేశ్వర్, సోమయ్య, నాగన్న, కుమార్, మదార్, ఆంజనేయులు, సోమశేఖర్ తదితరులున్నారు.

జఫర్‌గడ్‌లో..

జఫర్‌గడ్: సర్వాయిపాపన్న జయంతి వేడుకలు ఉప్పుగల్లు, కూనూరు గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా కూనూరు బస్టాండ్ వద్ద పాపన్నవిగ్రహానికి గౌడసంఘ నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో కోట ఎల్లయ్య, ధనుంజయ, చందర్, యాకయ్య, యాదగిరి, రాజు, రాజేందర్, దేవయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



పాలకుర్తిలో..



నవాబుపేటలో..



తరిగొప్పులలో..



కొడకండ్లలో..

'పిల్లలకు టీకాలు వేయించండి'

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్: మీజిల్స్ రుబెల్లా వ్యాధుల నివారణ టీకాలను 9 నెలల నుంచి 15 ఏళ్ల పిల్లలకు వేయించాలని లయన్స్ క్లబ్ వైస్ గవర్నర్ జాన్‌బన్నీ పిలుపునిచ్చారు. శుక్రవారం స్టేషన్‌ఘన్‌పూర్ సెయింట్ థామస్ పాఠశాలలో విద్యార్థులకు క్లబ్ ఆధ్వర్యంలో మీజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్లను వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో వేయించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో జాన్‌బన్నీ మాట్లాడారు.పిల్లలు మట్టిలో ఆడడం, పరిశుభ్రంగా లేకపోవడం వల్ల పలు రకాల వ్యాధులు, విష జ్వరాలు సోకుతాయన్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మాచర్ల సత్యనారాయణ, వైద్యాధికారి డాక్టర్ జి.కరుణాకర్, క్లబ్ బాధ్యులు పి.వెంకటేశం, జి.సంపత్, డాక్టర్ చారి, హరికిషన్ రెడ్డి, ఎం.ఉపేందర్,, ఖాజా, ఇవాన్ బన్నీ, హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

తరిగొప్పులలో..

తరిగొప్పుల: చిన్నారులను దీర్ఘకాలిక వ్యాధుల నుంచి రక్షణ కల్పించేందుకు వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ కొత్తగా ప్రవేశపెట్టిన మిజిల్స్‌రుబెల్లా వ్యాక్సినేషన్ రెండోరోజు మండలంలో ముమ్మరంగా సాగింది. స్థానిక పీహెచ్‌సీ సూపర్‌వైజర్ విమల ఆధ్వర్యంలో మండలంలోని అంక్షాపూర్ ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు మిజిల్స్‌రుబెల్లా టీకాలు వేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రుబెల్లా ప్రాణాంతక అంటువ్యాధని, మీజిల్స్ ఆర్‌ఎన్‌ఏ అనే వైరస్‌ద్వారా ఈ వ్యాధి సోకుతుందన్నారు. దీంతో రోగనిరోధక శక్తి తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రవీందర్, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

'త్రీఆర్స్'ను పరిశీలించిన జిల్లా మానిటరింగ్ బృందం

లింగాలఘణపురం: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసనాభివృద్ధిని పరిశీలించేందుకు శుక్రవారం జిల్లా మానిటరింగ్ బృందం మండలంలో పర్యటించింది. ఈమేరకు మండలంలోని కస్తూర్బా విద్యాలయం, లింగాలఘణపురం, పటేల్‌గూడెం ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించి త్రీఆర్స్(రీడింగ్, రైటింగ్, ఆర్థమెటిక్)అమలు తీరును, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలించింది. ఈసందర్భంగా గణితం, ఇంగ్లీష్, తెలుగు సబ్జెక్టుల్లో త్రీఆర్స్ విధానాన్ని అమలుతీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. త్రీఆర్స్ అమలులో కేజీబీవీ విద్యార్థులు 60 రోజుల సామర్థ్యానికి మించి తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించడంతో జిల్లా మానిటరింగ్ అధికారులు పాఠశాల స్పెషలాఫీసర్ అన్నపూర్ణతో పాటుగా ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. పటేల్‌గూడెం పాఠశాలలో అభ్యసనాభివృద్ధి కార్యక్రమం అమలు తీరుపై హెడ్మాస్టర్ ఆనంద్‌ప్రసాద్ కృషి అభినందనీమని స్వయంగా హెడ్మాష్టర్ పిల్లలు అదే పాఠశాలలో చదివిస్తున్న నేపథ్యంలో విద్యార్థుల కనీస సామర్థ్యం బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. లింగాలఘణపురం పాఠశాలలో విద్యార్థులను గ్రూపులుగా విభజించి సామర్థ్యాలను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని హెడ్మాష్టర్ సమ్మక్కకు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా మానిటరింగ్ బృందం ఇన్‌చార్జి ఆర్. నీలం రెడ్డి, ఎంఈవో అప్పిడి చంద్రారెడ్డి, డీఆర్పీలు నీలం వేణు, టి. శ్రీనివాస్, అనిత తదితరులు పాల్గొన్నారు.

'కాల్వనిర్మాణం త్వరగా పూర్తి చేయాలి'

స్టేషన్‌ఘన్‌పూర్: మండలకేంద్రంలోని మోడల్‌కాలనీలో రూ. 1 లక్ష 50 వేలతో నిర్మిస్తున్న సైడ్ కాల్వ నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రజిత కోరారు. జీపీ నిధులతో నిర్మిస్తున్న ఈ పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఆమెవెంట వర్క్ ఇన్స్‌పెక్టర్ లింగమూర్తి, కాలనీ వాసులు అంజయ్య, యాకూబ్ పాషా, నర్సయ్య, శ్రీనివాస్, లక్ష్మణ్ ఉన్నారు.

సాదాసీదాగా మండల సభ

గుండాల: మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సర్వసభ్యసమావేశం సాదాసీదాగా జరిగింది. మిషన్ భగీరథ పనులు తుర్కలషాపురం గ్రామంలో నత్తనడకన సాగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని ఆ గ్రామసర్పంచ్ పురుగుల మల్లేశం సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. పశుసంవర్ధక శాఖ అధికారులు గత సమావేశానికి సంబంధించిన నివేదికనే ఇచ్చారని పాతనివేదిక ద్వారా కొత్త సమాచారం ఎలా తెలుస్తుందని సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎంపీపీ సంగి వేణుగోపాల్ యాదవ్ మాట్లాడుతూ మిషన్ భగీరథ పనులను త్వరగా పూర్తిచేసి మండల ప్రజలకు తాగునీరు అందించాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. అధికారులు మండల సమావేశానికి హాజరయ్యేటప్పుడు పూర్తి నివేదికతో రావాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో నర్సయ్య, తహసీల్దార్ స్వప్న, వైస్‌ఎంపీపీ కాలె మల్లేశం, ఈవోపీఆర్డీ వెంకటేశ్వర్లు, బడక మల్లయ్య, ఆర్‌డబ్ల్యూఎస్, పీఆర్ ఏఈలు నవ్య, పూర్ణచందర్‌రావు, ఏపీవో పరశురాములు తదితరులు పాల్గొన్నారు.



మండల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ వేణుగోపాల్



పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.** పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్

డ్వాక్రా గ్రూపు సభ్యులకు మొక్కల పంపిణీ

పాలకుర్తి: హరితలక్ష్మీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలకేంద్రంలోని పంచగుళ్లలో ఐకేపీ ఆధ్వర్యంలో డ్వాక్రా గ్రూపు మహిళలకు ఈవోపీఆర్డీ విమల మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ ఇంటిలో ఐదు నుంచి పది మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం జయసుధ, సీసీ వెంకటేశ్వర్లు, యాదగిరి తదితరులున్నారు.

రామాలయంలో శ్రావణ మాసోత్సవాలు

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్: స్థానిక విద్యానగర్‌కాలనీలోని శాగ మల్లయ్య రామాలయంలో శుక్రవారం శ్రావణ మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీటీడీ సహకారంతో నిత్యపూజలు, మనగుడి, ప్రాశస్త్యం, శుద్ధి, కంకణధారణ మహోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో మల్లయ్యస్వామి, రిటైర్డ్ హెచ్‌ఎం నర్సింహస్వామి, నర్సింహారెడ్డి, నీలాభాయి,శ్రవణ్, రవి, పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న బ్యాంకు మేనేజర్

పాలకుర్తి: 2015-16 సంవత్సరానికి ఎస్సీ కార్పోరేషన్ ద్వారా మంజూరైన చెక్కులను ఏపీజీవీబీ మేనేజర్ నందకిశోర్ శుక్రవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2015-16 సంవత్సరానికి మొత్తం 77 మందికి మంజూరు కాగా 65 మంది లబ్ధిదారులకు రూ. 65లక్షలు, తొర్రూరుకు చెందిన పసులాది విజయకు రూ. 5 లక్షలు, బమ్మెరకు చెందిన జల్గం నాగభూషణంకు రూ. 5లక్షల చెక్కులను అందచేసినట్లు మేనేజర్ తెలిపారు.


ట్యూటర్ల నియామకానికి ఆర్థిక సహాయం

గుండాల: మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో కంప్యూటర్లు ఉన్నప్పటికీ బోధించడానికి ట్యూటర్ లేకపోవడంతో హైదరాబాద్‌కు చెందిన శోధన లాబరేటరీస్ వారి సౌజన్యంతో శుక్రవారం కంప్యూటర్ గదిని ప్రారంభించారు. మండలకేంద్రానికి చెందిన తాడిశెట్టి లింగమూర్తి సహకారంతో శోధన లాబరేటరీస్ లిమిటెడ్ వారు కంప్యూటర్ ట్యూటర్‌కు జీతం ఇవ్వడానికి అంగీకరించారు.

అనాథలకు దుస్తుల పంపిణీ

జఫర్‌గడ్: జీవజ్యోతి వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలకేంద్రానికి చెందిన కాల్వ సంతోష్, నీలంరాజు అనే అనాథ విద్యార్థులకు దుస్తులు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఎం.నర్సింగం మాట్లాడారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో అనాథలను ఆదుకోవడంలో ట్రస్ట్ అధ్యక్షుడు రాజారపు ప్రతాప్ ముందుంటారని ఆయన తెలిపారు.

దినఫలాలు



అదృష్టసంఖ్యలు: 1,8



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. ప్రియతముల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. ఇంట్లో వేడుకలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): సోదరీ, సోదరుల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. విద్యా సంస్థల్లో ప్రవేశానికి అనుకూలం. రవాణా, ఏజెన్సీలు, స్టేషనరీ, బోధన రంగాల వారు చేపట్టిన పనులు పూర్తిచేస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.



మిథునరాశి: (మే21-జూన్21): ఆర్థిక విషయాలకు సంబంధించి ఒక సమాచారం కలవరపెడుతుంది. సన్నిహితులకు డబ్బు సర్దుబాటు చేయాల్సి వస్తుంది. రుణాలు, పెట్టుబడుల కోసం చేసే ప్రయాణాలు, చర్చలు ఫలిస్తాయి.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలి. ఆర్థిక వ్యవహారాల్లో సంకల్పం నెరవేరుతుంది. అనుకున్న నిధులు సకాలంలో చేతికి అందుతాయి. లక్ష్యాలు సాధిస్తారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. గ్రానైట్, ఫొటోగ్రఫీ, టెక్స్‌టైల్స్, బోధన రంగాల వారికి సంకల్పం నెరవేరుతుంది. ఏదో తెలియని వెలితి మనసును బాధిస్తుంది.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఆర్థిక వ్యవహారాలు అశాంతికి కారణం అవుతాయి. సన్నిహితులకు సంబంధించి రహస్య సమాచారం తెలుసుకుంటారు. ప్రదర్శనలు, ఉత్సవాల్లో పాల్గొంటారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. ఉద్యోగ, వ్యాపారాల్లో సన్నిహితుల సహకారం లోపిస్తుంది. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. భవిష్యత్ గురించి వ్యూహరచన చేస్తారు. వృత్తికి సంబంధించిన సమావేశాల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): రుణ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. పన్నుల వ్యవహారాలు ఇబ్బంది పెడతాయి. పాత వస్తువుల రవాణాకు అనుకూలం. గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): పెట్టుబడులు, పందాలు, పోటీల్లో నష్టం సంభవం. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. సన్నిహితుల సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో అనుకున్న పనులు పూర్తి చేస్తారు. విందు, వినోదాల్లో పరిమితి పాటించాలి.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. వృత్తిపరమైన శిక్షణలో పాల్గొనేందుకు అనుకూలం. కృషి రంగంలో కొత్త అనుబంధాలు ఏర్పడతాయి. విద్య, సృజనాత్మకరంగాల వారికి అనుకూలం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

డీసీసీబీ పాలక వర్గానికి అందిన ఉత్తర్వులు

హన్మకొండ టౌన్ : హన్మకొండలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు పాలక వర్గాన్ని రద్దు చేస్తూ రాష్ట్ర సహకార కమిషనర్ ఎం.వీరబ్రహ్మం జారీ చేసిన ఉత్తర్వులను బ్యాంకు అధికారులు సభ్యులకు అందజేశారు. ఈ నెల 16వ తేదీతో జారీ అయిన ఉత్తర్వులు గురువారం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధికారులకు అందగా, శుక్రవారం 22మంది డీసీసీబీ పాలకవర్గ సభ్యులకు స్వయంగా అందజేశారు. రద్దు ఉత్తర్వులు ఎప్పటి నుంచి అమలులోకి వస్తాయనే స్పష్టమైన సమాచారం అందులో పేర్కొనలేదు. దీంతో ప్రత్యేక అధికారిగా నియామకమైన వరంగల్ రూరల్ జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ ఎప్పుడు చార్జ్ తీసుకుంటారు, రద్దుఉత్తర్వులు వెంటనే అమలులోకి వచ్చినట్లేనా లేక ఏమైనా గడువుందా? అనే విషయమై డీసీసీబీ అధికారులు స్పష్టత ఇవ్వకపోవడం గమనార్హం.

కోర్టును ఆశ్రయించేందుకు సిద్ధమైన జంగా..

రద్దు ఉత్తర్వులు అందుకున్న పాలకవర్గ సభ్యులు మరోసారి కోర్టును ఆశ్రయించేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. ఈ మేరకు జంగా రాఘవరెడ్డి ఆధ్వర్యంలో పలువురు డైరెక్టర్లు భేటీ అయి కోర్టుకు వెళ్లాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. పదవీకాలం ఆరు మాసాలు ఉన్న సమయంలో రద్దు చేయకూడదని సహకార చట్టంలో ఉందని పేర్కొంటున్న సభ్యులు తమకు కోర్టులో న్యాయం జరుగుతుందనే ధీమా వ్యక్తం చేస్తున్నారు. తమకు అందిన నోటీసులకు సమాధానం చెప్పకుండానే పాలకవర్గాన్ని రద్దు చేయడం సరికాదనే వాదనను వినిపిస్తున్నారు. కాగా, పాలక వర్గం పదవీ కాలం జనవరితో ముగియనుంది. మరో నాలుగు మాసాల పదవీ కాలం ఉండగా పలు అవినీతి ఆరోపణలపై పాలక వర్గం రద్దు కావడం చర్చనీయాంశమైంది.

ఎల్బీ కళాశాలలో ఎన్‌సీసీ ఎంపికలు

కాకతీయ కాలనీ(హన్మకొండ) : వరంగల్ ములుగు రోడ్డులోని ఎల్బీ కళాశాలలో 2017-18 ప్రవేశాలు పొందిన విద్యార్థులకు ఎన్‌సీసీ, ఆర్మీ(బాలుర) ఎంపికలు శుక్రవారం జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ డిహెచ్‌రావు ఎన్‌సీసీ యువతకు ఓ రోల్ మోడల్ అని అన్నారు. కష్టపడి సాధించుకున్న ఎన్‌సీసీ సీటును ఇష్టంతో పూర్తి చేసి తమ ప్రతిభ చాటుకోవాలాన్నారు. ఈ కార్యక్రమంలో 10వ తెలంగాణ బెటాలియన్ సుబేదారి మేజర్ యశ్వంత్ సింగారే, హవల్దార్ మేజర్ వీరాంజనేయులు, హవల్దార్ మేయర్ మంగేష్, కళాశాల ఎన్‌సీసీ అధికారి లెఫ్ట్‌నెంట్ డాక్టర్ సదానందం, సీనియర్ అండర్ అధికారి కె.నరే శ్, యు.వినయ్‌కుమార్, అఖిల్, దినేష్, 400 మంది ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

వర్సిటీలు విద్యా ప్రమాణాలు పెంచాలి

న్యాక్ గ్రేడ్ కోసం కృషి చేయాలి

ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి


సమావేశంలో మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి

కాళోజీ జంక్షన్(హన్మకొండ): రాష్ట్రంలోని వర్సిటీలు విద్యా ప్రమాణాలు పెంచాలని ఉపముఖ్యమంత్రి కడియంశ్రీహరి అన్నారు. హన్మకొండ సుబేదారిలోని ఆర్ట్స్‌అండ్‌సైన్స్ కళాశాల సెమినార్ హాల్‌లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్, జేసీ దయానంద్, కేయూ వీసీ ప్రొఫెసర్ సాయన్నలతో కలిసి మాట్లాడారు. రాష్ట్రంలో వర్సిటీ విద్యా వ్యాప్తి కోసం 2017-18 సంవత్సరానికి రూ.420కోట్లు కేటాయించామని చెప్పారు. ఓయూకురూ.200కోట్లు, కేయూకు రూ.50 కోట్ల నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు.

రాష్ట్రంలోని అన్ని వర్సిటీలకు గాను 1,551 అధ్యాపక పోస్టులను మంజూరీచేసి భర్తీ చేసే ప్రక్రియ చేపట్టామని కడియం శ్రీహరి తెలిపారు. ఈ ఏడాది 1,051 పోస్టులు, వచ్చే ఏడాది 490 పోస్టుల భర్తీ చేస్తామని తెలిపారు. న్యాక్ గుర్తింపుకోసం గ్రూపు రాజకీయాలు వీడి సమష్టిగా పనిచేయాలని హెచ్చరించారు. వర్సిటీ విద్య బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. హన్మకొండ సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియం స్థానంలో ఉస్మానియా వర్సిటీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా సెంటినరీ బ్లాక్ పేరుతో నూతనభవనం నిర్మిస్తామని ఆయన ప్రకటించారు. రూ.10కోట్ల ఖర్చుతో 1,500 మంది కూర్చొనే విధంగా ఆడిటోరియం భవనం, రెండు కాన్ఫరెన్స్ హాల్స్‌తో పాటు ఇతర సౌకర్యాలు ఉండేట్లు భవనం నిర్మించేందుకు రెండు నెలల్లో ప్రతిపాదనలు, డీపీఆర్ సిద్ధం చేయాలని జాయింట్ కలెక్టర్ దయానంద్‌ను కడియం ఆదేశించారు. నిట్, ప్రైవేట్ కన్సల్టెన్సీ సహాయంతో డీపీఆర్ సిద్ధం చేయిస్తామని జేసీ చెప్పారు. రాష్ట్రంలో ఉస్మానియా, కేయూలతో పాటు జేఎన్‌టీయూ న్యాక్ గ్రేడ్ కోసం ఈ నెలలోనే బృందం పర్యటన ఉందని తెలిపారు. అంతకు ముందు ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియంలో కలియతిరిగారు. శిథిలావస్థకు చేరిన ఆడిటోరియంలోనూతన భవనం నిర్మించేందుకు అధికారులతో అప్పటికప్పుడు చర్చించారు. భవనం లోపల కుర్చీలు, చుట్టుపక్కల ప్రాంతాలను పరిశీలించారు. అలాగే ఇంజనీరింగ్ అధికారులతో భవనం ప్రస్తుత స్థితిని అంచనా వేశారు. ఈ కార్యక్రమంలో కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.పురుషోత్తం, కళాశాల ప్రిన్సిపాల్ బన్న అయిలయ్య, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ జె.మధుకర్, డాక్టర్ బి.వీరేందర్, కార్పొరేటర్ జోరిక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఖండాంతరాలు దాటిన ప్రేమ

కాజీపేట అబ్బాయి..ఇంగ్లాండ్ అమ్మాయి

కాజీపేట చర్చిలో ఒక్కటైన ప్రేమజంట


గుర్రపు బగ్గీలో ఊరేగుతున్న నూతన దంపతులు కిరణ్‌కుమార్, రిబెక దొడ్డాస్

కాజీపేట (వరంగల్ అర్బన్ జిల్లా) : కాజీపేట అబ్బాయి... ఇంగ్లాండ్ అమ్మాయి... మూడేళ్లుగా ప్రేమించుకున్నారు. ఇరువైపులా పెద్దలను ఒప్పించారు. ఈ క్రమంలో కాజీపేటలోని ఫాతిమా క్యాథడ్రల్ చర్చిలో శుక్రవారం ఒక్కటయ్యారు. వివరాల్లోకి వెళితే... కాజీపేట దర్గాకుచెందిన మరియన్న-ఆరోగ్యమ్మల కుమారుడు మాదాను కిరణ్‌కుమార్ కొన్నేళ్లుగా ఆస్ట్రేలియాలో హోటల్ మేనేజ్‌మెంట్ పూర్తిచేసి అక్కడే జాబ్ చేస్తున్నాడు. ఇంగ్లాండ్‌కు చెందిన స్టీఫెన్ దొడ్డాస్-నాన్సీక్లేరీల ఏకైక కూతురు రిబెక దొడ్డాస్ కూడా ఆస్ట్రేలియాలో హాస్పిటల్ మేనేజ్‌మెంట్ కోర్సు పూర్తిచేసి ఓ ప్రైవేట్ కంపెనీలో జాబ్ చేస్తోంది. ఈ క్రమంలో వీరిద్దరు తమ తమ కార్యాలయాలకు వెళ్లే మార్గంలో నిత్యం కలుసుకునే వారు. ఈ స్నేహం కాస్త ప్రేమగా మారింది. ఇద్దరు పెళ్లిచేసుకుందామని నిశ్చయించుకోగా ఇరుకుటుంబాలు అంగీకరించలేదు. అయినా మూడు సంవత్సరాలుగా ఇరుకుటుంబాల పెద్దలను ఒప్పించారు ఈ ప్రేమికులు. మొత్తంగా ఇరువురు పెద్దల సహకారంతో శుక్రవారం కాజీపేట ఫాతిమా క్యాథడ్రల్ చర్చిలో క్రైస్తవ మతాచారం ప్రకారం వివాహం చేసుకున్నారు. ఈ వివాహానికి ఇరువురి కుటుంబీకులు, పెళ్లికొడుకు, పెళ్లికూతురు స్నేహితులు హాజరై వధూవరులు ఆశీర్వదించారు. చర్చి ఫాదర్ బాలశౌరి క్రైస్తవ మతం ప్రకారం వివాహం చేశారు.


పెళ్లి కూతురు రిబెక దొడ్డాస్‌కు తాళి కడుతున్న కిరణ్‌కుమార్

నగరంలో ఊరేగింపు..

వివాహం అనంతరం ఇరువురు కుటుంబాలు బ్యాండ్ మేళాలో డ్యాన్సులు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ముఖ్యంగా పెళ్లికూతురు తరుపు బంధువులు ఇంగ్లాండ్ వాసులు, మహిళలు, యువకులు, బ్యాండ్ మేళాలో రెండు గంటలు స్టెప్పులేస్తూ ఎంజాయ్ చేశారు.

వరంగల్ సిటీ ఎంతో అద్భుతం..

- స్టీఫెన్ దొడ్డాస్ (పెళ్లికూతురు తండ్రి)

నా కూతురు ఇండియన్ వాసుడైన కిరణ్ కుమార్‌ను పెళ్లి చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉంది. కూతురు పెళ్లి కోసం రెండు రోజులక్రితం వరంగల్‌కు వచ్చా. ఇక్కడ వరంగల్ కోట, వేయిస్తంభాల గుడి చూశా... చాలా అద్భుతంగా ఉన్నాయి. ఇంకా మూడు రోజులు ఇక్కడే ఉండి వరంగల్‌సిటీ మెత్తం నా కుటుంబానికి చూపిస్తా.

చురుకుగా వెల్‌నెస్ సెంటర్ పనులు

ప్రభుత్వ ఉద్యోగులు, పాత్రికేయుల కోసం ఏర్పాటు

హన్మకొండ ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి ఆవరణలో కొనసాగుతున్న పనులు


కొనసాగుతున్న వెల్‌నెస్ సెంటర్ పనులు

హన్మకొండ అర్బన్: ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, పాత్రికేయులకు ఉచిత అవుట్‌పేషెంట్(ఓపి) సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్య పథకానికి సంబంధించిన వెల్‌నెస్ సెంటర్(ఆరోగ్యకేంద్రం)పనులు చురుకుగా సాగుతున్నాయి. హన్మకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి ఆవరణలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, పాత్రికేయుల కోసం ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 14 వెల్‌నెస్ సెంటర్లకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా వరంగల్ అర్బన్‌జిల్లాలోని ప్రసూతి ఆస్పత్రి ప్రాంగణంలోని డిస్ట్రిక్ట్‌ట్రైనింగ్ సెంటర్ భవంతిలో ఏర్పాటు చేస్తున్నారు. దసరా నాటికి వెల్‌నెస్ సెంటర్‌ను ప్రారంభించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈవెల్‌నెస్ సెంటర్‌లో పాత్రికేయులు, ప్రభుత్వ ఉద్యోగులు అత్యవసర వైద్య కేసులలో నేరుగా వెళ్ళి ఆరోగ్య కార్డులు చూపించి వైద్య సేవలు పొందవచ్చు.

అవుట్ పేషెంట్ చికిత్సలు..

ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న వెల్‌నెస్ సెంటర్‌లో పలు రకాల అవుట్ పేషెంట్(ఓపి) చికిత్సలు అందుబాటులో ఉండనున్నాయి. ప్రాథమిక పరీక్షలు వైద్య పరీక్షలు చేసి ప్రత్యేక పరీక్షల కోసం రెఫర్ చేస్తారు. అదేవిధంగా మందులు, శస్త్రచికిత్సల అంశాలు, సహాయక ఉపకరణాలు రోగులకు అందించనున్నారు. అందుబాటులో లేని ప్రత్యేక పరీక్షల కోసం అనుసంధానం చేసుకోబడిన పరీక్షా కేంద్రాలకు పంపిస్తారు. ఈ వెల్‌నెస్ సెంటర్‌కు సంబంధించిన అధికారాలు, అధికారులు, నిర్వహణ బాధ్యతలు మొత్తం ముఖ్య కార్యనిర్వహణ అధికారి, ఈజేహెచ్‌ఎస్ హైదరాబాద్ పర్యవేక్షించనున్నారు. మందులు, శస్త్రచికిత్సల అంశాలు, సహాయక ఉపకరణాలు, ఇతర వైద్య ఉపకరణాలు అన్ని టీఎస్ఎంఎస్ఐడీసీ, సీజీహెచ్‌ఎస్, ఈఎస్ఐ, ఎన్ఐఎంఎస్ ద్వారా సమకూరుస్తారు. ఈ వెల్‌నెస్ సెంటర్ల కోసం రాష్ట్ర వ్యాప్తంగా రూ.34.02కోట్లు, మందుల కోసం రూ.91కోట్లు, అవుట్ పేషెంట్ చికిత్సల కోసం రూ.45.20 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది.

సెంటర్‌కు మంజూరైన పోస్టులు..

ఈ వెల్‌నెస్ సెంటర్ కోసం ప్రభుత్వం 45 పోస్టులను మంజూరు చేసింది. అందులో ఎంబీబీఎస్-03, స్పెషలిస్టులు(ఆర్థో, కార్డియాలజిస్టు తదితరులు)-03, అప్తమాలజిస్టు-01, జనరల్ మెడిసిన్-01, గైనకాలజిస్టు-01, జనరల్ ప్రాక్టీషనర్-01, డెంటల్ డాక్టర్స్-04, పిడియాట్రిషన్-01, రేడియాలజిస్టు-01, ఫిజియోథెరపిస్టు-02, బయోకెమిస్ట్-02, మైక్రో బయాలజిస్టు-02, ల్యాబ్ యూఎస్‌జీ(అల్ట్రా సౌండ్)-01, ఫార్మసిస్టు-03, ల్యాబ్ టెక్నిషియన్-04, రేడియోగ్రాఫర్-01, జీఎన్ఎం(నర్సు)-03, కంప్యూటర్ డాటాఎంట్రీ-04, డెంటల్ అసిస్టెంట్-02, వార్డుబాయ్-03, ఎలక్ట్రిషియన్-01, ఎగ్జిక్యూటివ్ హెచ్‌ఆర్-01 పోస్టులు ఉన్నాయి.

హేమాచలుడి సన్నిధిలో దేవాదాయ శాఖ మంత్రి సతీమణి

మంగపేట (జయశంకర్ జిల్లా) : జిల్లాలో మరో యాదాద్రిగా పేరు గాంచిన మండలంలోని మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనృసింహస్వామిని శుక్రవారం దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి సతీమణి విజయలక్ష్మి కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు కైంకర్యం రాఘావాచార్యులు, ముక్కమళ్ల రాజశేఖరశర్మతో పాటు అర్చక బృందం ఆమెకు పూర్ణకుంభంతో ఆలయ మర్యాదల ప్రకారం స్వాగతం పలికారు. స్వామి వారికి తిలా, తైలాభిషేకాలు చేయించి శేషవస్త్రాలను అలంకరించి దర్శనం గావించారు. లక్ష్మీనృసింహ స్వామి దర్శనానంతరం విజయలక్ష్మి అమ్మవార్లయిన ఆదిలక్ష్మి, చెంచులక్ష్మిలకు పూజలు చేసి టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు.


ఆలయంలో పూజలు చేస్తున్న మంత్రి సతీమణి

అర్చక బృందం ఆమెకు స్వామి వారి విశిష్టత, చరిత్రను వివరించి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరంచింతామణి జలధారల వద్దకు వెళ్లి పరిశీలించారు.

జయశంకర్ జిల్లాలో భారీ వర్షాలు

● ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు ● పలుచోట్ల వాహనాల రాకపోకలు బంద్


కన్నాయిగూడెం మండలంలో సప్తవాగును దాటుతున్న ప్రజలు

భూపాలపల్లి, ఆంధ్రజ్యోతి : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గురువారం రాత్రి, శుక్రవారం పలుచోట్ల భారీ వర్షాలు పడ్డాయి. గణపురం మండలంలో మోరంచ వాగు ఉధృతంగా ప్రవహించడంతో వాగవతలి గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. కన్నాయిగూడెంలోని కంతనపల్లి గ్రామసమీపంలో సప్తవాగు ప్రధానరోడ్డుపై ఉప్పొంగి ప్రవహిస్తోంది. దీంతో రవాణా సాకర్యం నిలిచిపోయింది. అలాగే మహాముత్తారం మండలం కనుకునూర్ వద్ద గల వాగు నిండుగా ప్రవహిస్తోంది. జిల్లాలో పలు ప్రాంతాల్లో రెండు రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలోని మంగపేట, కాటారం, గణపురం, ఏటూరునాగారం, కన్నాయిగూడెం,మహాముత్తారం, ములుగు మండలాల్లో వర్షం ప్రభావం అధికంగా ఉంది.

చేనేత రంగం అభివృద్ధికి కృషి

రాష్ట్ర చేనేత సహాయ సంచాలకులు మదన్‌మోహన్

మహదేవపూర్(జయశంకర్ జిల్లా) : రాష్ట్రంలో చేనేత రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర చేనేత సహాయ సంచాలకులు మదన్‌మోహన్ తెలిపారు. మహదేవపూర్ మండలాన్ని శుక్రవారం సందర్శించిన ఆయన సమీపంలోని అడవుల్లో ఉన్న మల్బరీ నర్సరీల్లో పట్టుపురుగుల పెంపకాన్ని పరిశీలించి రైతులకు సూచనలిచ్చారు. అనంతరం టస్సర్ కాలనీకి వెళ్లి కార్మికులు టస్సర్ బట్టల్ని నేస్తున్న యంత్రాలను చూసి సమస్యలు తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నందున చేనేత కార్మికులకు ఎలాంటి సమస్యలు ఉన్నా ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈనెల 27 నుంచి 31వ తేదీ వరకు హైదరాబాద్‌లోని పీపుల్స్ ప్లాజాలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పిన ఏడీ మదన్‌మోహన్ దసలి పట్టు దుస్తులు నేస్తున్న నేత కార్మికులకు 5 స్టాల్స్ ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. దీంతో టస్సర్ దుస్తులకు మరింత ప్రచారం కల్పించినట్లు అవుతుందని ఆయన ప్రకటించారు. టస్సర్ కార్మికులకు సోలార్ యంత్రాలతో పాటు అద్దకానికి డ్రైయింగ్ మెషిన్‌లు అందిస్తామన్నారు. ప్రస్తుతం ఇక్కడ చేతితోనే దారం తీసే విధానం కొనసాగుతోందని, 75 శాతం సబ్సిడీపై దారం తీసే బునియా మిషన్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. రూ.10వేలు ఉండే ఈ మిషన్‌కు రూ.2,500 చెల్లిస్తే సబ్సిడీపై అందిస్తామని తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా ఉత్తాడ నేత కార్మికులకు


మాట్లాడుతున్న చేనేత సహాయ సంచాలకులు మదన్‌మోహన్

నిలయమని, అక్కడికి తీసుకెళ్లి చేపడుతున్న పద్దతులపై అవగాహన కల్పిస్తామన్నారు. తమకు మరిన్ని షెడ్ల నిర్మాణం చేయాలని కార్మికులు కోరగా స్పందించిన ఆయన తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనంతరం మంథని ఎమ్మెల్యే పుట్ట మధును కలవగా చేనేత కార్మికులకు అన్ని రకాల సహాయం ప్రభుత్వం తరపున చేసి ఆదుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెరికల్చర్ కరీంనగర్ ఏడీ దేవే ందర్, వరంగల్ అర్బన్ ఏడీ మురళీధర్‌రెడ్డి, మహదేవపూర్ సెరికల్చర్ ఆఫీసర్ మహేందర్, టెక్నికల్ అసిస్టెంట్ బాపు, సిద్దేశ్వర టస్సర్ చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు గొర్రె బాపు, గోరెంటల వీరయ్య పాల్గొన్నారు.

కేసముద్రంలో మొక్క జొన్నల లారీ పట్టివేత

అక్రమంగా విక్రయించేందుకు నెంబరు ప్లేట్‌పై స్టిక్కర్

కేసముద్రం(మహబూబాబాద్ జిల్లా) : కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌కు మొక్కజొన్నల లోడుతో వచ్చిన ఓ లారీని శుక్రవారం పోలీసులు పట్టుకున్నారు. స్వాధీనం చేసుకున్న 250 క్వింటాళ్ల మొక్కజొన్నల విలువ రూ.4లక్షల వరకు ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. మార్కెట్‌కు ఉదయం వేళ లారీలో లోడు తీసుకువచ్చిన డ్రైవర్ సరుకు అందులో ఉండగానే కొంతమందితో బేరసారాలు సాగించాడు. లారీ నెంబరు ప్లేట్‌పై స్టిక్కర్ వేసి మరో నెంబరు ఉండడంతో యార్డులోని ఒకరికి అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం అందజేశారు. ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి సిబ్బందితో మార్కెట్‌కు చేరుకుని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని లారీని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

ఇదిలా ఉండగా సదరు డ్రైవర్ ఏపీలోని గుంటూరు జిల్లా మాచర్లకు చెందిన అన్నవరపు భాస్కర్‌గా గుర్తించినట్లు ఎస్సై తెలిపారు. లారీకి యజమానిసైతం భాస్కరేనని, ఫైనాన్స్ డబ్బులు చెల్లించకుండా తప్పించుకునేందుకు ఇలా నెంబరు ప్లేట్ మార్చుకుని తిరుగుతున్నట్లు ప్రాథమిక విచారణలో తేలినట్లు చెప్పారు. ఇటీవల తొర్రూరు వద్ద జరిగిన హత్య కేసులో భాస్కర్ అరెస్టయి బెయిల్‌పై బయటకు వచ్చినట్లు తెలిపారు. అయితే మొక్కజొన్నల లోడు కోదాడ నుంచి తీసుకువచ్చినట్లు తెలుస్తోంది. మార్కెట్‌కు లారీ లోడు రాగానే ఒకరిద్దరు శాంపిల్స్ తీసుకువెళ్లినట్లు తెలియడంతో మార్కెట్ కార్యాలయంలోని సీసీ వీడియో ఫుటేజిని ఎస్సై పరిశీలించారు.


కేసముద్రం మార్కెట్‌లో పోలీసులు పట్టుకున్న మొక్కజొన్నల లారీ

ప్రభుత్వాన్ని మార్చే సమయం వచ్చింది

తెలంగాణ ఇంటిపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చెరుకు సుధాకర్


సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ అధ్యక్షుడు చెరుకు సుధాకర్

మహబూబాబాద్, ఆంధ్రజ్యోతి: తెలంగాణలో టీఆర్ఎస్ పార్టీని మార్చే సమయం ఆసన్నమైందని, ప్రభుత్వాన్ని మార్చడానికి వెనుకడుగు వేసేది లేదని తెలంగాణ ఇంటి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చెరుకు సుధాకర్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గాంధీ పార్కులో శుక్రవారం తెలంగాణ ఇంటి పార్టీ బహిరంగ సభ జరిగింది. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ సామాజిక తెలంగాణ సాధించడమే ఏకైక లక్ష్యంగా తమ పార్టీ ఆవిర్భవించిందన్నారు. తెలంగాణలో పేదలకు, బడుగులకు, బలహీన వర్గాలకు, ఉద్యమకారులకు గౌరవం లేదని, మరో ప్రత్యామ్నాయ పార్టీ కావాలన్నారు. దళితులు, అట్టడుగు వర్గాల వారందరూ ప్రభుత్వాన్ని మార్చేందుకు ఏకమై పోరాటం చేయాల్సిన అవసరం ఏర్పడిందని ఆయన చెప్పారు. కేసీఆర్ కుటుంబం డ్రగ్స్, ఇసుక మాఫియా లాంటి అడ్డాగా మారిందన్నారు. వచ్చే ఐదేళ్ల వరకు తన కొడుకైన కేటీఆర్‌ను ముఖ్యమంత్రి చేయాలని అంటాడని, ఆయన కూడా తన కొడుకు ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటాడని ఎద్దేవా చేశారు. టీఆర్ఎస్ పార్టీకి చెక్‌పెట్టే దమ్మున్న పార్టీ తమదేనని, అన్నివర్గాలు కలిసి కట్టుగా పోరాడితే విజయం సాధించవచ్చునని ఆయన తెలిపారు.

ఢిల్లీలో కేజ్రీవాల్, కేరళ, త్రిపురలో కమ్యూనిస్టు పార్టీలు, బహుజన పార్టీ కూడా ఆయా రాష్ట్రాల్లో పోరాటాల ద్వారానే అధికారాలు సాధించాయని చెరుకు సుధాకర్ పేర్కొన్నారు. అలాగే వారి పోరాటాలను, సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్‌ను స్ఫూర్తిగా వెనుకడు వేయకుండా తెలంగాణ ప్రభుత్వంపై పోరాటం చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. టీఆర్ఎస్ పార్టీ అద్దెకొంప మాదిరిగా తయారైందని, ఆ పార్టీలో దొంగలను, ద్రోహులను చేర్చుకుంటున్నారని విమర్శించారు. తెలంగాణ ఏర్పడకముందు అందరం కలిసి ఇంటి పార్టీలాగా కొట్లాడుదామని చెప్పిన కేసీఆర్ ఆ విషయాన్ని మరిచిపోయారని అన్నారు. కాగా, శంకర్ చౌహాన్ బృందాన్ని చెరుకు సుధాకర్‌రెడ్డి పార్టీలో చేర్చుకున్నారు. ఈసమావేశంలో మహబూబ్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వెన్నం శ్రీనివాస్‌రెడ్డి, ఏపూరి సోమన్న, వరంగల్ జిల్లా అధ్యక్షుడు రాజమౌళి, రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీనివాస్, తిరుమల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సారయ్య మృతదేహం

విధి నిర్వహణలో ఏఎస్సై మృతి

మంగపేట(జయశంకర్ జిల్లా): మంగపేట ఏఎస్సై దోబె సారయ్య (65) శుక్రవారం విధి నిర్వహణలో ఉండగా గుండెపోటుతో మృతి చెందాడు. ములుగు మండలం జగ్గన్నపేట గ్రామానికి చెందిన దోబె బుచ్చయ్య-ఎల్లమ్మ దంపతుల కుమారుడైన సారయ్య 1984 బ్యాచ్‌లో కానిస్టేబుల్‌గా ఉద్యోగంలో చేరారు. అప్పటి నుంచి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు పోలీస్‌స్టేషన్లలో కానిస్టేబుల్‌గా, హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తించారు. సారయ్య రెండేళ్ల క్రితం ఏఎస్సైగా పదోన్నతిపై మంగపేటకు వచ్చారు. ఈక్రమంలో శుక్రవారం ఉదయం పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తుండగా ఛాతినొప్పి వచ్చి ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. తోటి పోలీసులు వెంటనే 108 వాహనంలో ఏటూరునాగారం సామాజిక వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. కాగా, సారయ్య అత్తగారి గ్రామమైన ములుగు మండలం కొత్తూరు గ్రామపంచాయతీ పరిధిలోని పంచోత్కులపల్లిలో సొంత ఇల్లు నిర్మించుకున్నారు. ఏఎస్సై సారయ్యకు భార్య సమ్మక్క, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సారయ్య మృతదేహాన్ని ఏటూరునాగారం ఏఎస్పీ రాహుల్‌హెగ్డే, సీఐ దూరిశెట్టి రఘుచందర్, స్థానిక ఎస్సై అరికూటి మహేందర్ యాదవ్, కానిస్టేబుళ్లు, సిబ్బంది సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు.

'గణేశ్ మండపాలకు విద్యుత్ ఉచితంగా ఇవ్వాలి'

● విశ్వహిందూ పరిషత్

జనగామ కల్చరల్: రాబోయే గణేశ్ నవరాత్రోత్సవాల సందర్భంగా గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాలని విశ్వహిందూ పరిషత్ పరిషత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. శుక్రవారం జనగామ జిల్లా కేంద్రంలోని సంతోషిమాత దేవాలయంలో గణేశ్ ఉత్సవ సమితి, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో విస్తృత గణేశ్ మండపాల సభ్యులు పాల్గొని పలు తీర్మానాలు చేశారు.

గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాలని, ప్రతీ మండపం పైన కాషాయ జెండా ఎగురవేయాలని, మండపాలలో భక్తి కార్యక్రమాలు మాత్రమే జరపాలని, పెద్ద గణపతి విగ్రహాలు కాకుండా మిగతావన్నీ మట్టి గణపతులను వాడి పర్యావరణాన్ని కాపాడాలని, గత సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా పోలీస్, రెవెన్యూ అధికారులు మండపాలకు రక్షణ కల్పించి ఎలాంటి అడ్డంకులు లేకుండా నిమజ్జనానికి ఏర్పాట్లు చేయాలని, ప్రతీ మండపము గణేశ్ ఉత్సవ సమితి అనుమతి తీసుకోవాలని, గణేశ్ ఉత్సవాలకు శ్రీకారం చుట్టిన బాల గంగాధర్ తిలక్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని హిందూ యువకులు చైతన్యవంతం కావాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.

ఈ సమావేశంలో కొత్తూరి వాసు, మంచాల రవీందర్, కేవీఎల్ఎన్.రెడ్డి, నర్సింగ రామక్రిష్ణ, బాల్‌నారాయణ, అర్జున్‌సింగ్, ప్రవీణ్, స్వామి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడాలి

● అందుకోసమే కులవృత్తులకు ప్రోత్సాహకాలు

● విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు

జనగామ రూరల్: గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచేందుకే ప్రభుత్వం వృత్తులను ప్రోత్సహిస్తోందని ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ఎంపీపీ బైరగోని యాదగిరి అధ్యక్షతన జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో బోడకుంటి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజల అనుమానాలను నివృత్తి చేసేందుకు అధికారులు పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని సూచించారు. సమగ్ర సమాచారం లేని అధికారులు సమావేశానికి హాజరు కావాల్సిన అవసరం లేదన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడేందుకు, గ్రామాల్లోని వృత్తులకు ఆదరణ కల్పించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున కార్యాచరణ చేపట్టిందన్నారు. వెనుకబడిన కులాల అభివృద్ధికి రూ.1000 కోట్లు కేటాయించిందన్నారు. నీటి పారుదల శాఖకు రూ. 25 వేల కోట్లు కేటాయించి తాగు, సాగునీటికి ఇబ్బందులు లేకుండా చేస్తోందన్నారు. రైతుల సంక్షేమం కోసం పెట్టుబడి కింద ఎకరాకు ఏడాదికి రూ. 8000 చొప్పున అందిస్తోందన్నారు. హరిత హారం, సీడ్ బాల్స్‌తో జిల్లాను సుందర నగరంగా తీర్చి దిద్దేందుకు సమష్టి కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండల పరిషత్ కార్యాలయంలో ఉత్తమ ఉద్యోగులుగా అవార్డులు తీసుకున్న అధికారులను ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జడ్పీ చైర్‌పర్సన్ శాలువాతో సత్కరించి మెమొంటో అందజేశారు.



చంపక్ హిల్స్‌లో డీఆర్‌టీసీ భవనానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

డీఆర్‌టీసీ భవనానికి భూమిపూజ..

జనగామ మండలం చంపక్‌హిల్స్‌లో జిల్లా గ్రామీణ శిక్షణా కేంద్రం(డీఆర్‌టీసీ) భవన నిర్మాణానికి ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ గద్దల పద్మ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ నిధులు రూ. 2కోట్లతో ఈ భవనం నిర్మిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో విజయ్ గోపాల్, ఎంపీపీ బైరగోని యాదగిరి, జడ్పీటిసీ బాల్దె విజయ, పంచాయితీరాజ్ ఈఈ శ్రీనివాసరావు, డీఈ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో, మహ్మద్ హాషీం, ఏపీవో బిక్షపతి, ఈవోపీఆర్డీ కతలప్ప, టీఆర్ఎస్ సర్పంచ్‌లు వల్లాల మల్లేశం, బాల్దె సిద్ది లింగం, సూదగాని సంజీవ, బనుక బిక్షపతి, నాయకులు మేకల కళింగరాజు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా..

జనగామ మండలం మరిగడి గ్రామానికి చెందిన టీఆర్ఎస్ కార్యకర్త జిట్టా నరేందర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా పార్టీ తరుపున అతడి కుటుంబానికి రెండు లక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే ముత్తిరెడ్డి, ఎమ్మెల్సీ అందజేశారు. సమావేశంలో డీఆర్‌డీవో పీడీ జయచంద్రారెడ్డి పాల్గొన్నారు.

ఎంపీడీవో భవనం ప్రారంభం..

జనగామ టౌన్: జిల్లా కేంద్రంలో శుక్రవారం రూ.1.10 కోట్ల పంచాయితీరాజ్ శాఖ నిధులతో నిర్మించిన ఎంపీడీవో కార్యాలయ భవనాన్ని విప్ వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి ప్రారంభించారు. అనంతరం కూరగాయాల మార్కెట్ కాంప్లెక్స్‌ను, స్లాటర్ హౌస్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ జనగామ మునిసిపాలిటీ పరిధిలో అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేసిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గడిచిన మూడేళ్లలో రాష్ట్రం ఎంతో అభివృద్ధిని సాధించిందన్నారు.

కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ గద్దల పద్మ, మునిసిపల్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్లు జి.ప్రేమలతారెడ్డి, బండ పద్మ, ఎంపీపీ బైరగోని యాదగిరి, జడ్పీటీసీ బాల్దె విజయ, మునిసిపల్ వైస్ చైర్మెన్ నాగారపు వెంకట్, కౌన్సిలర్ కన్నారపు ఉపేందర్, కమిషనర్ ఈశ్వరయ్య, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బండ యాదగిరిరెడ్డి పాల్గొన్నారు.

ఎంపీటీసీ పేరు గల్లంతు..

మండల పరిషత్ నూతన భవనం శిలాఫలకంపై పెంబర్తి ఎంపీటీసీ ఎం.కావ్యశ్రీ పేరు గల్లంతు కావడంతో ఆమె మనస్తాపం చెందారు. మండలంలోని అందరు ఎంపీటీసీల పేర్లు శిలాఫలకంపై రాయించిన అధికారులు కావ్యశ్రీ పేరును మర్చిపోవడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు.

బొడ్రాయి సొమ్ములు భోంచేశారు?

● పొత్తి వడ్లు సైతం మెక్కేశారు

● వసూలైన విరాళాలు రూ.18 లక్షలు

● ఖర్చయింది రూ.12 లక్షలు, మిగతావేవి..?

● ప్రశ్నిస్తున్న గ్రామస్థులు


● వివరణ ఇవ్వని నిర్వహణ కమిటీ

రఘునాథపల్లి: దేవుడి పేరున ముక్కుపిండి వసూలు చేసిన విరాళాలను కొందరు వ్యక్తులు అప్పనంగా మెక్కేశారు. పొత్తివడ్లను సైతం అమ్ముకొని భోంచేశారు. తీరా లెక్కలు చెప్పమంటే నీళ్లు నములుతున్నారు. వివరాల్లోకి వెళితే.. రఘునాథపల్లి మండల కేంద్రంలో గత జూన్ 12 నుంచి 14 వ తేదీ వరకు బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాలు జరిగాయి. నిర్వహణ కోసం ఒక కమిటీని ఏర్పాటుచేసుకున్నారు. బడా వ్యాపారులనుంచి సామాన్య పౌరుడి వరకు ఎవరినీ వదలకుండా వేలకు వేల రూపాయలు బలవంతంగా విరాళాలు వసూలు చేశారు. మొత్తం సుమారు రూ.18 లక్షలు వసూలయ్యాయని గ్రామస్థులు అంచనావేస్తున్నారు. అందులో ఉత్సవాల నిర్వహణ కోసం రూ.12 లక్షలు మాత్రమే ఖర్చు అయ్యాయని, మిగతా రూ.6 లక్షలు ఎవరి వద్ద ఉన్నయో అంతుచిక్కడం లేదని వాపోతున్నారు. ఉత్సవాలు జరిగి రెండు నెలలు గడిచినా కమిటీ సభ్యులు లెక్క చెప్పకపోవడంతో గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చివరికి పొత్తి పోయడానికి విరాళంగా వచ్చిన 38 క్వింటాళ్ల వడ్లను కూడా కొందరు అమ్ముకొని తిన్నారని ప్రచారం జరుగుతోంది. అందులో ఒక వ్యక్తి రూ.13 వేలు వాడుకుంటే కమిటీ అధ్యక్షుడు లెక్క అడిగాడని, ఇందుకు మీరు వాడుకున్న డబ్బులు ఇస్తే నేను కూడా ఇస్తానని ఎదురు ప్రశ్నించాడని తెలిసింది. అంటే దొంగలు...దొంగలు ఊళ్లు పంచుకున్నట్టు ప్రజల సొమ్ము తలా ఇంత పంచుకుతిన్నారని దీన్నిబట్టి అర్థమవుతోంది. అంతేగాకుండా 12 యాటలు కొనుగోలు చేసి 10 మాత్రమే కులవృత్తులవారికిచ్చి మిగతా రెండింటిలో ఒకటి ఉపసర్పంచ్‌కి ఇచ్చి, మిగిలినదాన్ని నలుగురు సభ్యులు కలిసి పోగులు వేసుకున్నారని ఊరంతా ప్రచారం జరుగుతోంది. దీనిపై కమిటీ సభ్యులు వెంటనే లెక్కచెప్పాలని, గ్రామసభ నిర్వహించి వివరాలు వెల్లడించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.



రఘునాథఫల్లిలో ప్రతిష్ఠించిన బొడ్రాయి విగ్రహం

దొరికినంత దోచుకున్నారు : కోళ్ల శ్రీనివాస్, స్థానికుడు



విరాళాలు వసూలు చేసిన కమిటీ సభ్యులు కొందరు వారి సొంత ఖర్చులకు వాడుకున్నారు. రూ.20 వేల కంటే ఎక్కువ ఇచ్చిన విరాళ దాతల పేర్లనే శిలాఫలకంపై రాయాలని నిర్ణయించి ఆ మేరకే తయారుచేశారు. కాని ఇంతవరకు అమర్చ లేదు. అమర్చితే డబ్బులు తిన్నవారి బండారం బయటపడుతుందని కమిటీ సభ్యులు జంకుతున్నారు.

ఖర్చు వివరాలు ప్రజలకు చెప్పాలి..



మల్కాపురం లక్ష్మయ్య, ఎంపీటీసీ

బొడ్రాయి ఉత్సవాలకు ఎన్ని డబ్బులు వసూలయ్యాయి. ఎంత ఖర్చయింది...తదితర వివరాలు ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత నిర్వహక కమిటీపై ఉంది. పండుగ జరిగి రెండు నెలలు గడిచినా ఖర్చుల వివరాలు చెప్పడానికి ఎందుకు ఆలస్యం చేస్తున్నారో అర్థంకావడం లేదు. ఇప్పటికైనా కమిటీ సభ్యులు ముందుకు వచ్చి లెక్కచూపించి మిగిలిన డబ్బులను దుర్గమ్మ దేవాలయం నిర్మించడానికి ఉపయోగించాలి.

గర్భస్రావానికి ప్రయత్నించిన వైద్యులు

● కలెక్టర్ ఆదేశంతో గర్భిణిని ఏరియా ఆస్పత్రికి తరలించిన అధికారులు

● అప్పటికే కడుపులోనే మృతిచెందిన శిశువు

● పోలీసులకు ఫిర్యాదు చేసిన డీఎంఅండ్‌హెచ్‌వో

జనగామ టౌన్: పట్టణంలో గర్భస్రావానికి యత్నించిన బంధువులు, ఇందుకు సహకరించిన ప్రైవేటు వైద్యులపై డీఎంఅండ్‌హెచ్‌వో అన్నప్రసన్నకుమారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం పులిశగూడెం గ్రామానికి చెందిన శ్రీలక్ష్మికి మొదట ఆడపిల్ల జన్మించింది. రెండోసారి గర్భం దాల్చడంతో చౌటుప్పల్‌లోనే లింగ నిర్ధారణ పరీక్ష చేయించుకుంది. వైద్యులు మళ్లీ ఆడపిల్లే అని తేల్చారు. అప్పటికి ఆమె ఆరు నెలల గర్భిణి. అయితే ఆమె కటుంబ సభ్యులు గర్భస్రావం చేయించడానికి జనగామ జిల్లా కేంద్రంలో నాని ఆస్పత్రిని ఆశ్రయించారు. వైద్యులు ఈ నెల 17న గర్భస్రావం చేసేందుకు ట్రీట్‌మెంట్ ప్రారంభించారు. ఈ తరుణంలో కొందరు కలెక్టర్ శ్రీదేవసేనకు ఫోన్ ద్వారా సమాచారమిచ్చారు. దీంతో ఆమె డీఎం అండ్‌హెచ్‌వోను పురమాయించడంతో ఆమె ఆదేశాల మేరకు డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో అశోక్ కుమార్, పోలీసుల సహాయంతో గురువారం రాత్రి నాని ఆస్పత్రిని తనిఖీ చేసి విచారణ జరిపారు. శ్రీలక్ష్మిని వెంటనే జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఆమె కడుపులో ఉన్న శిశువు మృతిచెందింది. వైద్యులు ఆపరేషన్ చేసి మృతశిశువును తొలగించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. శిశువు మృతదేహాన్ని ల్యాబ్‌కు పంపించారు. ఈ విషయమై డీఎంఅండ్‌హెచ్‌వో మాట్లాడుతూ జరిగిన సంఘటన వాస్తవమేనని, ఇందుకు బాధ్యులైన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు.

పంటల సాగులో మెళకువలు పాటించాలి

● జిల్లా వ్యవసాయాధికారి వీరూనాయక్

చిలుపూర్ : రైతులు పంటల సాగులో తగు మెళకువలు పాటించి అత్యధిక దిగుబడులు సాధించాలని జిల్లా వ్యవసాయ అధికారి వీరూనాయక్ సూచించారు. శుక్రవారం మండలంలోని చిన్నపెండ్యాల గ్రామంలో దూడెల రాజయ్య అనే రైతు సాగు చేసిన వరినాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పోసిన నార్లు ఇప్పటికే ముదిరిపోయాయని, అయినా ఎవరూ ఆందోళన చెందవద్దని, నారు చివర ఆకును తుంచివేసి నాట్లు వేయవచ్చని సూచించారు. ఈదే విధంగా ప్రభుత్వం పంటల బీమాకు అగస్టు 31వ తేదీ వరకు గడువు పొడిగించినందున రైతులు సంబంధిత బ్యాంకుల్లో బీమా చేసుకోవాలని, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సంకల్ప్ సిద్ధి అనే కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించి జిల్లా వ్యాప్తంగా 100మంది రైతులను ఎంపిక చేసి త్వరలో వారికి శిక్షణనిచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నామని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఏవో అనూరాధ, ఏఈవోలు శ్వేత, శైలజ, రైతులు కొన్నె మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

అపురూప బంధాలను, మధురమైన క్షణాలను అజరామరం చేసేది ఫొటో. ఒకప్పుడు ఆల్బమ్‌లలో ఫొటోలు కలకాలం వుండేవికాగా, ఇప్పుడు కంప్యూటర్లలో, సెల్‌ఫోన్లలో ఒదిగిపోతున్నాయి. తీసిన మరుక్షణంలోనే ప్రపంచంలోని ఏ మూలకైనా వెళ్లిపోతున్నాయి. సాంకేతికత తెచ్చిన అనేక మార్పులు ఫొటోగ్రఫి ప్రాధాన్యతను అనూహ్యంగా పెంచాయి. రెండు దశాబ్ధాల క్రితం వరకు పెద్ద పెద్ద నగరాలు, పట్టణాలకే పరిమితమైన ఫొటోగ్రఫీ నేడు భారీ పరిశ్రమగా విస్తరించి పోయింది. స్మార్ట్‌ఫోన్‌ల పుణ్యమా అని గ్రామీణ ప్రాంతాల్లోనూ ఫొటో అందుబాటులోకి వచ్చింది. జర్మన్, జపాన్ దేశాల ఫొటో టెక్నాలజీ అనూహ్యంగా విస్తరించిన పోయిన నేపథ్యంలో కలర్ ల్యాబ్‌లు విస్తృతంగా అందుబాటులోకి వచ్చాయి. ప్రపంచ ప్రచార మాధ్యమంగా ఫొటోగ్రఫీ విరాజిల్లుతోంది. డిజిటల్ కెమెరాలు, స్టూడియోలు ప్రత్యేక ఉనికిని చాటుకుంటున్నాయి.

జ్ఞాపకాల పరిమళం ఫొటో..





- ప్రతి ఒక్కరి జీవితంతోనూ పెనవేసుకున్న బంధం
- కాలానుగుణంగా మారుతున్న ఫొటోగ్రఫీ
- స్మార్ట్‌ఫోన్లతో విస్తృతమైన ఆదరణ
- నేడు ప్రపంచ ఫొటోగ్రఫి దినోత్సవం

వరంగల్ కల్చరల్

ఒకప్పుడు భారీ సైజ్ కెమెరాల్లో ఫిల్మ్ లోడ్ చేస్తే మహా అయితే 36 నుంచి 38 వరకు బ్లాక్ అండ్ వైట్ ఫొటోలు వచ్చేవి. ఈ ఫిల్మ్‌ను ల్యాబ్‌లో డెవలప్ చేయించి ప్రింట్లను తీసుకునే విధానం గతంలో అవలంభించే వారు. పాత కెమెరాల్లో ఫిల్మ్ ఉపయోగించి తీసిన ఫొటోలు తక్కువ లైట్ కారణంగా లోపాలతో వున్నా వినియోగదారులు సర్దుకు పోయేవారు. అయితే దీనికి భిన్నంగా డిజిటల్ కెమెరాలు విస్తరించడంతో ఒక చిప్ మెమోరి ద్వారా 300 నుంచి వెయ్యి ఫొటోల వరకు ఇమేజ్‌లను తీసుకొని కంప్యూటర్లల్లో వేసుకొని నచ్చిన ఫొటోలను నిమిషాల్లో ఇష్టమొచ్చిన సైజ్‌లో నచ్చిన విధంగా ప్రింట్లు పొందే అవకాశం పెరిగి పోయింది.

అంతేగాక రూ. 50 వేల విలువైన కెమెరా, చిన్న ప్రింటర్ ఆధారంగా పాస్‌పోర్టు మొదలు పెద్ద సైజ్‌లో ప్రింట్లను అప్పటికప్పుడు అందించే విధానం అందుబాటులోకి వచ్చింది. అనంతరం లేజర్ టెక్నాలజీ విస్తరించడంతో నగరాల్లోనే గాక పెద్ద పెద్ద గ్రామాల్లోనూ ఫొటో స్టూడియోలు విస్తరించి ఫొటోగ్రఫిలో నాణ్యత కూడా పెరిగింది.



ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరంగల్ నగరంతో పాటు జనగామ, మహబూబాబాద్, పరకాల, భూపాలపల్లి, నర్సంపేట, తొర్రూర్, తదితర పట్టణాల్లో ఆధునిక టెక్నాలజీతో కూడిన డిజిటల్ స్టూడియోలు వెలిశాయి. మారుతున్న టెక్నాలజీ నేపథ్యంలో పెద్ద బాడీ కెమెరాల స్థానాన్ని అగ్గిపెట్టె సైజ్‌లో లభ్యమయ్యే డిజిటల్ కెమెరాలు ఆక్రమించుకున్నాయి. రూ. 3 లక్షల విలువ చేసే ఎస్‌ఎల్‌ఆర్ కెమెరాల నుంచి రూ. 6 వేల వరకు విలువ చేసే కొడాక్, కెనాల్, సోనీ, శామ్ సంగ్, యాషిక తదితర పలు రకాల కెమెరాలు జిల్లాల్లో దర్శనమిస్తున్నాయి. ఒకవైపు మొబైల్ ఫోన్‌లలో తీసిన ఫొటోలతో పాటు డిజిటల్ కెమెరాల్లో బంధించిన దృశ్యాలు కూడా ఆధునిక లేజర్ టెక్నాలజీతో డిజిటల్ చిప్స్ ద్వారా ప్రింట్లు వేసుకునే పద్ధతి ప్రస్తుతం వరంగల్ జిల్లాల్లోని అన్ని పట్టణాల్లోనూ అందుబాటులో ఉంది.

ఫొటో పుట్టిన రోజు..

ప్రపంచ చరిత్రలో మొట్ట మొదట గా ఫొటోకు అంకురార్పణ జరిగింది ఆగస్టు 19వ తేదీనే. 1839వ సంవత్సరంలో ఫ్రాన్స్‌కు చెందిన డాగురే అనే శాస్త్రవేత్త గాజు పలకపై కొన్ని రసాయనాలు పోసి దానిని ఛాయాచిత్రంగా రూపొందించారు. అది ఆగస్టు 19నే కావడంతో అప్పటి నుంచి ప్రతీ యేటా ఈ రోజును ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది.

ఫ్యాషన్ ఫొటోగ్రఫికి భలే ఆదరణ


గణపురం (జయశంకర్ జిల్లా)

ఒకప్పుడు రీల్ కెమెరాలతో ఫోటోలు తీసే సమయంలో ఒక్కో పెళ్లికి 30 నుంచి 60 ఫోటోలు తీస్తే అదే పెద్దపెళ్లి అనుకునేవారు ఫోటోగ్రాఫర్లు. అంటే రెండు రీళ్లలో వచ్చే 60 ఫోటోలకు 1500కు మించి ఖర్చుయ్యేది కాదు. ఇది పదేళ్ల క్రితం మాట. ఇప్పటి డిజిటల్ యుగంలో చాలామార్పులు వచ్చాయి. రీల్స్ పోయి డిజిటల్ మెమోరికార్డులు వచ్చాయి. కెమెరాల రేట్లు కూడా లక్షల్లో పెరిగాయి. ఫోటో, వీడియో కెమెరాల ధరలు పెరగడం ఫ్యాషన్ ఫోటోగ్రఫిలో గణనీయమైన మార్పులు రావడంతో చిత్రీకరణ ధరలు కూడా పెరిగాయి. క్వాలిటీతో పాటు ధరల్లోనూ రోజుకో మార్పు చోటు చేసుకుంటోంది.

ఉన్నత వర్గాల కుటుంబాల కార్యక్రమాలకు మూడు రోజుల పెళ్లి వేడుకతో పాటు నూతన జంట సాంగ్‌షూట్ (పాట చిత్రీకరణ)తో కలుపుకొని సుమారు రూ.5 లక్షల నుంచిరూ.10 లక్షల వరకు ఖర్చవుతోంది. ఈ కార్యక్రమంలో 8 నుంచి 10 మంది వరకు ఫోటో, వీడియోగ్రాఫర్లు పని చేస్తారు. ఇక మధ్యతరగతికి సంబంధించిన శుభకార్యాలకు రూ.3లక్షల నుంచి రూ.5 లక్షలకు మధ్య ఖర్చవుతుంది. ఈ కార్యక్రమాలలో 4 నుంచి 6 మంది వీడియో, ఫోటో గ్రాఫర్లు పని చేస్తారు.

ప్రస్తుత మార్కెట్లో కెనాన్ సిరీస్ కెమెరాల జోరు కొనసాగుతుంది. ఎక్కువగా వీటిని క్యాండీ ఫోటోగ్రఫీకి ఉపయోగిస్తున్నారు. అదే విధంగా అన్ని ఈవెంట్లలో డ్రోన్ కెమెరాలను ఉపయోగిస్తుండటంతో వాటికి ఆదరణ పెరుగుతోంది. ఒక్క రోజు డ్రోన్ కెమెరా అద్దె రూ.10 వేల వరకు ఉంటుంది. ఆల్బమ్ డిజైన్, ప్రింటింగ్‌లోను చాలా మార్పులు చోటుచేసుకున్నాయి. ఒక్కో షీట్‌కు రూ. 500 నుండి రూ. 800 వరకు డిమాండ్ ఉంది.







ఫొటోగ్రఫీలో రాణిస్తున్న 'చంద్రకళ'

వెంకటాపురం(నూగూరు)

ఫొటోగ్రఫీలో ఏజెన్సీ యువకుడు చంద్రకళ(శ్రీరాముల సదాశివప్రసాద్) రాణిస్తున్నాడు. తన కెమెరాలో బంధించిన చిత్రాలతో రాష్ట్ర స్థాయిలో ఇప్పటికే పలుసార్లు అవార్డులు అందుకున్నాడు. ఏజెన్సీలోని పచ్చని పల్లెల అందాలు, గిరిజన బతుకు చిత్రాలతో వారి జీవన విధానాన్ని బాహ్య ప్రపంచానికి కళ్లకుకట్టినట్లుగా తన కెమెరాలో బంధిస్తూ పలువురి మన్ననలు పొందాడు.



2008లో అవార్డు అందుకుంటూ..

వెంకటాపురం(నూగూరు)కు చెందిన సదాశివప్రసాద్ స్థానికంగా చంద్రకళ ఫొటో స్టూడియో నిర్వహిస్తున్నాడు. ఫొటోగ్రఫీలో పలువురికి సుపరిచితుడు అయిన శివప్రసాద్ స్టూడియో పేరునే తన పేరుగా మార్చుకుని చంద్రకళగానే పరిచయం. ఇలా ఫొటోగ్రఫీలో రాణిస్తూ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయిలో ప్రకృతి విభాగంలో రెండు సార్లు అవార్డులు అందుకున్నాడు. 2008లో ప్రకృతి విభాగంలో పువ్వుపై సీతాకోక చిలుక వాలిన దృశ్యాన్ని తీసిన ఫొటోకుగాను వరంగల్‌లో జరిగిన ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవంలో రెండో బహుమతి గెలుపొందాడు. 2010లో గోదావరిలో జాలర్లు వల వేస్తుండగా తీసిన ఫొటోకు గాను ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవంలో మరోసారి రెండో బహుమతి గెలుచుకున్నాడు. అంతేకాక రెండు సార్లు ప్రోత్సాహక అవార్డులు పొందాడు. 2012 అప్పటి జిల్లా కలెక్టర్ నుంచి ఏజెన్సీ గిరిజనుల బతుకు చిత్రాలకుఆను ప్రశంసాపత్రాలు అందుకున్నాడు. ఫొటోగ్రఫీలో రాణిద్దామనుకుంటున్న యువకులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు.

చంద్రకళ తీసిన దృశ్యం



కాకతీయ కాలనీ (హన్మకొండ)

మారుతున్న కాలానికి అనుగుణంగా ఫొటోగ్రఫి సాంకేతిక పరంగా శరవేగంగా పరిణామం చెందుతోంది. విశ్వంలోని వింతలు, అంతరిక్షంలోని గ్రహాల ఉనికిని, సముద్రగర్భంలోని నిక్షేపాలు సైతం తనలో బంధించే స్థాయికి ఎదిగింది. ప్రారంభంలో ఫొటోగ్రఫి అంటే ఓ అద్దానికి రసాయనాలు పూసి దాని ఆధారంగా ఫిల్మ్ డెవలప్ చేసి కావలసిన చిత్రాన్ని అందులో బంధించడమే. ఇదంతా ఓ పెద్ద తతంగంగా ఉండేది. ఫొటో తీసుకునే వ్యక్తికి ఫొటో దిగే ముందు ముందస్తు జాగ్రత్తలు సూచనలు చేసేవారు. ఆ తరువాత ఫొటోలను చిత్రించేవారు.

ఆ ఫొటోగ్రఫిలో వచ్చిన మార్పులలో భాగంగా బాడీ కెమెరాలు మార్కెట్‌లోకి వచ్చాయి. కలపతో చేసిన ఓ పెద్ద డబ్బా ఆకారంలో ఇత్తడి కవచంతో లెన్స్‌ను ఏర్పాటు చేసి కెమెరాను తయారు చేశారు. ఈ కెమెరాతో ఫొటో తీయాలంటే పెద్ద తతంగమే ఉండేది. ఒకే ఒక్క ఫిల్మ్ పెట్టి ఫొటో తీయాలి. దీన్నే కట్ ఫిల్మ్ కెమెరా అని కూడా అనేవారు. అది సరిగా రాకపోతే మరో నెగటివ్ ఫిల్మ్ పెట్టాల్సిందే. ఆ ఫోటోలు తీయడానికి ఉదయం నుంచి రాత్రి వరకు ఫొటోగ్రాఫర్ పడే పాట్లు వర్ణణాతీతం.

ఎన్నెన్ని మార్పులో!?

- శరవేగంగా పరిణామం చెందుతున్న ఫొటోగ్రఫి టెక్నాలజీ
- బాడీ కెమెరాల నుంచి స్మార్ట్‌ఫోన్ కెమెరాల దాకా...
- ఫొటోలు తీయడం ఇప్పుడు చిటికెలో పని
- కొనసాగుతున్న డిజిటల్ ఫొటోగ్రఫి యుగం

1982లో కలర్ ఫొటోలు....

యాషిక 635 కెమెరాలో 120 ఎంఎం ఫిల్మ్ రోల్‌ను వాడే వారు. ఈ కెమెరాలో 12 ఫొటోలను మాత్రమే తీసే అవకాశం ఉండేది. యషిక కెమెరా వచ్చిన తరువాత రంగుల ఫొటో తీసే సాంకేతికత అభివృద్ధి చెందింది.ఈ కెమెరా వచ్చిన తరువాత 110 ఎంఎం రోల్ ఫిల్మ్ ద్వారా ఒకే సారి రెండేసి ఫొటోలను తీయగలిగే స్థాయికి ఫొటోగ్రఫీ అభివృద్ధి చెందింది. 35 ఎంఎం నెగటివ్ ఫిల్మ్‌తో రహస్య చిత్రాలను తీయడానికి డిటెక్టివ్‌లు, పోలీసులు వాడేవారు. 1982లో కలర్ ఫొటోలు తీసే స్థాయికి ఫొటో గ్రఫీ అభివృద్ధి చెందింది. డార్క్ రూంలో ఎర్రని వెలుతురులో రసాయనాలతో నలుపు, తెలుపు ఫొటోలను చిత్రించడం కన్నా కలర్ ఫొటోలు చిత్రించడం కొంచం తేలికగా ఉండటంతో ఫొటోగ్రాఫర్‌లు అధిక సంఖ్యలో కలర్ ఫొటోలనే చిత్రించేవారు.



ఇదే సాంకేతిక పరిజ్ఞానంతో ఫొటోగ్రాఫర్‌లు దాదాపు 20 ఏళ్ల పాటు ఫొటోగ్రఫీలో మనుగడ సాధించించారు. చాలా మంది ఫొటోగ్రాఫర్‌లకు ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉండేది. వృతి పరమైన కెమెరాలే కాకుండా వ్యక్తిగతంగా వాడుకునే రోల్ కెమెరాలు వంద రూపాయలకు లభించే విధంగా మార్కెట్‌లోకి వచ్చినా ఫొటోగ్రఫీ వ్యవస్థపై దాని ప్రభావం తక్కువేనని చెప్పవచ్చు. ఆ తరువాత ఫొటోగ్రఫీలో డిజిటల్ వ్యవస్థ 2002లో ప్రారంభమై 2005 నాటికి పూర్తి స్థాయిలో ప్రపంచ వ్యాప్తంగా స్థానాన్ని సంపాదించింది.


డిజిటల్‌దే హవా...

డిజిటల్ ఫొటోగ్రఫీ వచ్చిన తరువాత రోజుకో కొత్త మార్పులు చేసుకుంటున్నాయి. డిఎస్‌ఎల్‌ఆర్ (డిజిటల్ సింగిల్ లెన్స్ రోల్) కెమెరాలు మార్కెట్‌లోకి వచ్చాక పని తక్కువై ఖర్చు పెరిగిందనే చెప్పాలి. ఫొటో తయారీ విషయంలో అంతా డిజిటల్ కావడంతో ప్రతీ ఒక్కరి చేతిలో డిజిటల్ ఫొటోగ్రఫీ ఓ ఆటవస్తువయింది.

డ్రోన్ కెమెరాలు..

డ్రోన్ కెమెరాలు ఫొటోగ్రఫీ రంగంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాయి. నేలపై నుంచే కాకుండా ఉపరితలం నుంచి చిత్రాలు, వీడియోలు తీసేందుకు డ్రోన్ కెమెరాలను అందుబాటులోకి తెచ్చారు. ఈ కెమెరా రూ. 60 వేల నుంచి రెండు లక్షల వరకు ఉంటుంది. ఈ మధ్య వివాహాది శుభకార్యాలయాల్లో ఈ కెమెరాలను అధికంగా వాడుతున్నారు.







ప్రకృతి అందాలకు పట్టం

ఆంధ్రజ్యోతి, మహబూబాబాద్



పిల్లి సతీష్

వృత్తి... ప్రవృత్తి... రెండూ కలగలిసిన ప్రొఫెషనల్ ఫోటో గ్రాఫర్ పిల్లి సతీష్. ఓవైపు రెండు దశాబ్దాలుగా ప్రకృతి అందాలను తన కెమెరాలో బంధిస్తూ... మరోవైపు ఇదే వృత్తిలో ఎప్పటికప్పుడు వస్తున్న నూతన ప్రక్రియలు, ఫోటోగ్రఫిలో చోటు చేసుకుంటున్న డిజిటల్ మార్పులకనుగుణంగా తాను మెళకువలు నేర్చుకుంటూ పోటీ ప్రపంచంలో మహబూబాబాద్ జిల్లాలోనే తనకు సాటి ఎవరు రారంటూ ముందుకు సాగుతున్నాడు. వివాహాది శుభకార్యాలతో పాటు వివిధ కార్యక్రమాలు, ముఖ్యమంత్రి, మంత్రుల పర్యటనలు, ప్రెస్ ఫోటోలు తీస్తూ అందరికీ సుపరిచితుడుగా మారిన సతీష్ వృత్తిరీత్యా ఫోటోలు తీస్తూనే ప్రవృత్తి రీత్యా తనకున్నప్రకృతి అందాలను బంధించే ప్రత్యేకతలతో ఎప్పుడూ చేతిలో కెమెరాతో తిరుగుతూ చిక్కిన అందాలను చక్కగా బంధిస్తున్నాడు.

సతీష్ అందుకున్న అవార్డులు...

సతీష్ రెండు దశాబ్ధాల ప్రకృతి అందాల చిత్రీకరణలో అనేక అవార్డులు, హానర్‌లు అందుకున్నారు. గతేడాది (2016) హైదరాబాద్‌లోని సాలార్జంగ్ మ్యూజియంలో నిర్వహించిన అంతర్జాతీయ ఫోటో వర్క్‌షాప్‌లో పిల్లి సతీష్ తీసిన పలు గ్రామీణ చిత్రాలకు అంతర్జాతీయ సిగ్మా ఆర్ట్ ఫోటోగ్రఫీ హానర్ లభించింది. 2011లో పాపికొండల్లో నిర్వహించిన జాతీయస్థాయి ఫోటో వర్క్‌షాప్‌లో దింసా నృత్యం ఫోటోకు మూడో స్థానం లభించింది. 2012 లో అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడలో నిర్వహించిన 'ఆల్ ఇండియా ఫోటోగ్రఫీ ఫస్ట్ డిజిటల్ కాంటెస్ట్-2012'కు ఐదు ఫోటోల ఎంట్రీ లభించింది. అందులో 'మేడారంలో తప్పి పోకుండా చిన్నోడి చేతిలో జాతీయ జెండా' ప్రౌడాఫ్ ఇండియా ఫోటోకు మెరిట్ లభించింది. అదే సంవత్సరం హైదరాబాద్‌లో నిర్వహించిన ఎక్పోస్ జాతీయస్థాయి వర్క్‌షాప్‌లో జాతీయ పురస్కారం లభించింది. 2013లో నిజామాబాద్‌లో జరిగిన వరల్డ్ ఫోటోగ్రఫీ డే సందర్భంగా నిర్వహించిన కాంపిటేషన్‌లో తృతీయ బహుమతి లభించింది. మేడారంలో తీసిన భిక్షకుడి చిత్రానికి రాష్ట్రస్థాయి అవార్డు లభించింది.



సతీష్ తీసిన ఓ ఫొటో

నగరంలో 8 దశాబ్దాల చరిత్ర

వరంగల్ కల్చరల్

వరంగల్ జిల్లా విషయానికొస్తే సుమారు 1940 నుంచి నగరంలో ఫొటో అందుబాటులోకి వచ్చింది. ఆ రోజుల్లో వరంగల్ నగరం నుంచి ఔట్‌డోర్ ఫొటోగ్రాఫర్‌లుగా వేళ్లమీద లెక్కపెట్టేంత మంది మాత్రమే ఉండేవారు. వారిలో శంకరయ్య, ఇర్ఫాన్, బీఎన్ వర్మ, రాంసింగ్, దుర్గాసింగ్(మోహన్‌స్టూడియో), వరదరాజులు నాయుడు, కోదాటి లక్ష్మణ్, బిట్ల నారాయణ(రవివర్మ), హరి బ్రదర్స్, జాఫర్ (నీల్‌కమల్), జయప్రకాష్(ప్రకాష్ స్టూడియో) తదితరులు మాత్రమే ఫొటోగ్రాఫర్‌గా నగరంలో ప్రముఖంగా చలామణిగా అయ్యేవారు. 1970 తర్వాత ఆనాటి ప్లేట్ ఫొటోగ్రఫి మొదలు ఆధునిక డిజిటల్ టెక్నాలజీ ఫొటోగ్రఫి వరకు చోటు చేసుకున్న అనూహ్య పరిణామాల నేపథ్యంలో ఇప్పటి వరకు నగరంలో అతి కొన్ని స్టూడియోలు మాత్రమే నిలదొక్కుకోవడం గమనార్హం.

ఫొటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి...

- రెడిన్ లింగమూర్తి, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు



ఉమ్మడి వరంగల్ జిల్లా ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గత నాలుగు దశాబ్ధాలుగా తమ వంతు కృషి చేస్తున్నామని రెడిన్ లింగమూర్తి చెప్పారు. జిల్లాల పునర్ విభజన అనంతరం కూడా ఇప్పటి వరకు 1150 మంది ఫొటోగ్రాఫర్లు తమ అసోసియేషన్‌లో సభ్యులుగా కొనసాగుతుండడం తమ ఐక్యతకు నిదర్శనమని చెప్పా రు. జిల్లాలోని ఫొటోగ్రాఫర్లందరిని ఒకే తాటిపైకి తీసుకొస్తూ వారి సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తూ యువ ఫొటోగ్రాఫర్లకు శిక్షణా కార్యక్రమాలతో పాటు ఆధునిక టెక్నాలజీ పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. సీనియర్ ఫొటోగ్రాఫర్స్ జయప్రకాష్, పరమేశ్వర్, నరేందర్, తదితరుల సలహాల మేరకు అసోసియేషన్ కార్యకలాపాలను నిర్వహిస్తున్నామన్నారు.

విరివిగా రక్తదాన శిబిరాలు..

- ఎస్. రవీందర్‌రెడ్డి, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి



ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ ఉమ్మడి జిల్లాలోని కాజీపేట, మరిపెడ, హసన్‌పర్తి, పరకాల, తొర్రూర్, ములుగు, హన్మకొండ కేంద్రాల్లో రెడ్ క్రాస్‌తో కలిసి పెద్దఎత్తున రక్తదాన శిబిరాలు నిర్వహించినట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్. రవీందర్‌రెడ్డి చెప్పారు. శనివారం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం వేళ ములుగురోడ్‌లోని కేఎస్‌ఆర్ గార్డెన్స్‌లో వేడుకలు నిర్వహిస్తామన్నారు. ఫొటో ఆర్ట్ గ్రూప్ షో నిర్వహిస్తామన్నారు. సీనియర్ ఫొటో గ్రాఫర్లను సత్కరిస్తామన్నారు. వరంగల్ ఎంపీ దయాకర్, ఎమ్మెల్యే వినయ్ భాస్కర్‌లు అతిథులుగా పాల్గొంటారని చెప్పారు.

హరిత యజ్ఞం

- టార్గెట్ కోటి మొక్కలు
- ఇప్పటికే 50శాతం పూర్తి
- శాఖలవారీగా లక్ష్యం
- ముందంజలో పోలీసులు
- పర్యవేక్షిస్తున్న స్పెషల్ ఆఫీసర్లు
- ప్రత్యేక శ్రద్ధపెట్టిన కలెక్టర్
- మొలకెత్తుతున్న కోటి సీడ్‌బాల్స్

జనగామ టౌన్: పోరుగడ్డగా ప్రఖ్యాతిగాంచిన జనగామ జిల్లాలో ప్రజాచైతన్యానికి కొదువ లేదు. కాని అటవీ సంపద మాత్రం నామమాత్రం. నిత్యం కరువు కటకాలతో వర్షాభావ పరిస్థితులతో కొట్టుమిట్టాడే ప్రాంతంగా పేరుపడిపోయింది. కేవలం ఒక శాతం మాత్ర మే అటవీ సంపద కలిగి ఉండటం జిల్లా ప్రజలకు శాపంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారంలో కోటి మొక్కలు, కోటి సీడ్‌బాల్స్ కార్యక్రమం విజయవంతంగా అమలు జరుగుతోంది. భవిష్యత్‌లో పెరిగే వనసంపదపై ప్రజల్లో కోటి ఆశలు రేకెత్తుతున్నాయి.

అటవీ ప్రాంతం ఒక్క శాతమే

13 మండలాలు 210 గ్రామ పంచాయతీలతో విస్తరించి ఉన్న జనగామ జిల్లా భౌగోళికంగా 2,18,750,40 హెక్టార్‌లలో విస్తరించి ఉంది. కేవలం ఒక్క శాతం అంటే 2,105,05 హెక్టార్‌లలో మాత్రమే అటవీ ప్రాంతం ఉంది. అదికూడా కొన్ని ప్రాంతాలకే పరిమితమైంది. అటవీశాఖ బ్లాక్‌లలో రఘునాథపల్లి, ఖిలాషాపురం, ఆశ్వరావుపల్లిలలో 65027 హెక్టార్‌లు, మచ్చుపహాడ్, అంకుషాపూర్‌లలో 347,23 హెక్టార్‌లు, తాటికొండ బ్లాక్‌లో 92430 హెక్టార్‌లు, జఫర్‌గడ్ బ్లాక్‌లో 18345 మొత్తం 210525 హెక్టార్‌లు మాత్రమే విస్తరించి ఉంది. మిగతా ప్రాంతాలలో జీరో. కొండలు, గుట్టలు, రాళ్ల రాప్పలే తప్ప చెట్లు, చేమలు మచ్చుకైనా కనిపించని ప్రాంతాలు జిల్లాలో కొకొల్లాలుగా ఉన్నాయి.

కలెక్టర్ చొరవతో హరితహారం

జిల్లాలో అడవిని 23 శాతం వరకు పెంచాలనే లక్ష్యంతో కలెక్టర్ శ్రీదేవసేన ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. హరితహార కార్యక్రమం ప్రారంభించి జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసి హరితహారం కమిటీ, హరితహారం స్పెషల్ ఆఫీసర్ల నియామకంతో జిల్లాలో కోటి మొక్కలు నాటడం, కోటి విత్తన బంతులు వెదజల్లే హరితయజ్ఞం పకడ్బందీగా అమలు చేస్తున్నారు. మొక్కలు నాటడమే కాకుండా కొండలు, గుట్టల ప్రాంతంలో విత్తనబంతులు వెదజల్లే కార్యక్రమం రాష్ట్ర స్థాయి గుర్తింపును తెచ్చిపెట్టింది.



సీడ్ బాల్స్ చూపెడుతున్న కలెక్టర్ శ్రీదేవసేన(ఫైల్)

సీడ్‌బాల్స్‌లో వెదజల్లిన విత్తనాలు

టేకు 47.54 లక్షలు, ఈత 5.16 లక్షలు, నీడనిచ్చే వృక్షాలు 13.60 లక్షలు, ఈటవీ వృక్షాలు 3 లక్షలు, గృహ అవసరాలు 14.49, పూల ఇతర మొక్కలు 4.97 లక్షలు మొత్తం 95.76 లక్షలు

శాఖల వారీగా టార్గెట్లు

పోలీసు శాఖ 20 లక్షలు, డీఆర్‌డీఏ 4.5 లక్షలు, అటవీ శాఖ 30,200, మునిసిపల్ శాఖ 50,000, ఆర్‌అండ్‌బీ 31,000, పంచాయతీరాజ్ 75,000, నీటి పారుదల 1,65,733, ఎక్సైజ్ 3.5 లక్షలు, ఇండస్ట్రీయల్ 10,000, మైనారిటీ 5,000, దేవాదాయ 5,000, వ్యవసాయ శాఖ 1.50 లక్షలు, పశుసంవర్ధక శాఖ 1.50 లక్షలు, హార్టికల్చర్ 85,000, డీపీవో(గ్రామపంచాయితీలు) 12 లక్షలు, మార్కెటింగ్ 15 వేలు, ఆర్టీసీ 5 వేలు, సివిల్ సప్లయీస్ 15 వేలు, విద్యా శాఖ 50 వేలు, జిల్లా సంక్షేమ శాఖ 25 వేలు, రెవెన్యూ శాఖ 2 లక్షలు.



హరితహారం మొక్కలు నాటుతున్న అధికారులు(ఫైల్)



ఆకుపచ్చ జిల్లాగా తీర్చిదిద్దుదాం..

